


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 11, పేజీలు - 08

శనివారం, మే 4, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కేజ్రీవాల్‌కు బెయిల్.?



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అంశంపై వాదనలు వింటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మే 7న విచారిస్తామని ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి పేర్కొంది. విచారణకు సిద్ధమై రావాలని ఈడీ తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంచ్ స్పష్టం చేసింది. ఈడీ అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు 6లో ▶



## రేవంత్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేస్తారా.?

### - తెలంగాణలో కీలక పరిణామాలు ఖాయమేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ బీజేపీని ఎదుర్కోలేక డీప్ ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని అలాంటి వారిని వదిలి పెట్టబోమని ప్రధానమంత్రి మోదీ జహీరాబాద్ లో జరిగిన సభలో ప్రకటించారు. ఆ మాటలను ఆషామాషీగా తీసుకునే చాన్స్ లేదని ఢిల్లీ పోలీసులు తెలంగాణలో మకాం వేసి చేస్తున్న ఆపరేషన్ చూస్తే ఎవరికైనా అనుమానం వస్తుంది. ఢిల్లీ పోలీసులు రెండో సారి గాంధీ భవన్ కు గురువారం వచ్చారు. పీసీసీ లీగల్ సెల్ చైర్మన్ కోసం ఆరా తీసి వెళ్లారు. కానీ అది వ్యూహమేనని అసలు టార్గెట్ రేవంత్ రెడ్డేనని భావిస్తున్నారు. ఈ విషయం తెలిసే రేవంత్ రెడ్డి రిజర్వేషన్లపై మరింత దూకుడుగా బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని అంటున్నారు.

### అమిత్ షా వీడియోతో దేశవ్యాప్త దుమారం

రిజర్వేషన్ల రద్దు అంశంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు సీరియస్‌గా విచారణ చేస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు కలిపి ఏడుగురుకి నోటీసులు ఇచ్చారు. ఫేక్ వీడియోపై కేంద్ర హెూం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తెలంగాణ బయట కొంత మందిని అరెస్ట్ చేశారు. ఢిల్లీ పోలీసులు తీవ్రమైన సెక్షన్ల కిందే కేసు పెట్టారు. మే 1న విచారణకు హాజరుకావాలంటూ సీఆర్పీసీ సెక్షన్ 91 ప్రకారం మే 29న మొదటిసారి సీఎం రేవంత్ సహా నలుగురు తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు హాజరుకాకుండా న్యాయవాది ద్వారా సీఎం రేవంత్ రెడి 6లో ▶

## తల్లి స్థానంలో కొడుకు పోటీ

### రాయ్‌బరేలీలో నామినేషన్ వేసిన రాహుల్ గాంధీ

- రాయబరేలీ, అమేథీల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- రాహుల్ గాంధీకి రాయబరేలీ నుంచి పోటీకి దింపిన కాంగ్రెస్
- గాంధీల కుటుంబానికి విధేయుడికి దక్కిన అమేధీ సీటు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ, అమేథీ నియోజకవర్గాలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరు పోటీ చేస్తారు అనే ఉత్కంఠ నెలకొంది. రాయ్‌బరేలీ నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 6లో ▶



## చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే

### - నరసాపురంలో సీఎం జగన్

- రాబోయే ఐదేళ్లలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు
- ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట, నమ్ముతారా?
- నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు మీ జగన్ చేసిందిదే
- రెండు బటన్లు ఆలోచించి నొక్కాలన్న జగన్

**ప. గోదావరి (ప్రశ్న న్యూస్)** మరో 10 రోజులలో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనుందని ఈ యుద్ధంలో వైసీపీని గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలలో చంద్రబాబుకు ఓటు వేస్తే కొండ చిలువ నోట్లో తల పెట్టినట్టే అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్టే అన్నారు సీఎం జగన్, నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగన్ చంద్రబాబు కూటమిని ఓడించాలన్నారు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ళలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్ కు ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబుకు ఓటేస్తే మాత్రం పథకాలు రద్దు అవుతాయని అన్నారు. చంద్రబాబుకు ఓటు 6లో ▶



## అవినీతిలో రేవంత్ మార్క్

### - 'గాడిద గుడ్డు'కు కిషన్ రెడ్డి కౌంటర్

- తెలంగాణలో మార్పు వచ్చిందని చెబుతున్న ముఖ్యమంత్రి, ఏం మార్పు వచ్చిందో చెప్పాలని ప్రశ్న
- తెలంగాణలో కేవలం కల్వకుంట్ల కుటుంబ పాలన పోయి సోనియా గాంధీ కుటుంబ పాలన వచ్చిందని విమర్శ
- రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి ఇప్పుడు గాడిద గుడ్డు ఇస్తున్నారని ఎద్దేవా

6లో ▶



## కాంగ్రెస్ 'స్పెషల్ మేనిఫెస్టో' విడుదల

### - కేంద్రం తరపున తెలంగాణకు కీలక హామీలు

- ఐటీఐఆర్ ప్రాజెక్టు, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ సహా మరెన్నో తీసుకొస్తామని వెల్లడి
- ఈ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు సాధిస్తామని ధీమా
- కేంద్రంలో ఏర్పడే తమ ప్రభుత్వం ద్వారా హామీలు నెరవేరుస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ లోక్సభ ఎన్నికలలో విజయం సాధించడానికి, తెలంగాణ ప్రజల మద్దతును కూడగట్టడానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను శుక్రవారం రిలీజ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ ల పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టో తో పాటు, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక మేనిఫెస్టో కూడా రిలీజ్ చేసిన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. రాష్ట్రానికి సంబంధించి 6లో ▶

## రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బండి

- కారు గ్యారేజ్ కి పోయింది ఇక రాదు
- బిజెపి, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం
- సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తున్న బిజెపి ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ రాముడి పేరుతో రాజకీయం చేస్తున్నారని పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన జాతర ఎన్నికల బహిరంగ సభను నిర్వహించారు. సభకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలపై మండిపడ్డారు. రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బిజెపి నాయకులు బండి సంజయ్ ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు శుభం కలగాలంటే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట , పట్టాభిషేకం కళ్యాణం తర్వాత అక్షంతలు ఇస్తే బాగుండేదని అన్నారు. గత ఎన్నికల్లోను మతాన్ని అడ్డం పెట్టుకొని గెలిచారని మళ్లీ మతాన్ని అడ్డం పెట్టుకొని మోడీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు వినోద్ కుమార్, బండి సంజయ్ ఎంపీలుగా ప్రజలకు ఏం చేశారు చెప్పాలని అన్నారు. గతంలో ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి తిరుపతికి రైలు, కరీంనగర్ పాస్ పోర్ట్ కేంద్రం, సిరిసిల్ల వేములవాడకు కార్మిక ఆసుపత్రులు వచ్చాయని అన్నారు. సిరిసిల్లకు వచ్చే 6లో ▶

## 160కి పైబడి అసెంబ్లీ స్థానాలు గెలుస్తున్నాం

- నెల్లూరులో భారీ రోడ్ షో
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- సింహపురి తిరగబడిందన్న చంద్రబాబు
- వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలన్న చంద్రబాబు

**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు సిటీలో నిర్వహించిన కూటమి రోడ్ షోకు హాజరయ్యారు. ఈ రోడ్ షోలో చంద్రబాబుతో పాటు జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. రోడ్ షో అనంతరం నెల్లూరులో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. పవన్ కల్యాణ్ ఇక్కడే తిరిగిన వ్యక్తి అని, పవన్ కు నెల్లూరులో గల్లీగల్లీ తెలుసు అని వెల్లడించారు. తనకు తిరుపతిలో ఎలా ప్రతి గల్లీ తెలుసో, పవన్ కు కూడా నెల్లూరులో ప్రతి చోటు తెలుసని, ఇదే విషయాన్ని పవన్ కు కూడా చెప్పానని వివరించారు. సభకు విచ్చేసిన యువతను చూడగానే పవన్ కు బాల్యం గుర్తుకువచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు 6లో ▶



## ఉద్యోగులకు జగన్ తీరని అన్యాయం

### - నవ సందేహాలకు సమాధానం చెప్పాలన్న షర్మిల

**కడప (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగులకు సీఎ జగన్ తీరని అన్యాయం చేశాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప జిల్లాలో పర్యటిస్తున్న షర్మిల ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో మేలు చేశాడని, జగన్ మాత్రం ద్రోహం చేశాడన్నారు. గౌరవంగా 6లో ▶



## రాజీనామాకు సిద్ధం

### - రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

- రుణమాఫీ చేస్తే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్
- అన్ని హామీలు నెరవేరిస్తే ఇక పోటీయే చేయను
- హామీలు నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్న హరీశ్ రావు
- 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారు, కానీ అమలు చేయలేదని విమర్శ
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలా? అని ప్రశ్న

**నల్గొండ (ప్రశ్న న్యూస్)** రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి అందరి దేవుళ్ల మీద ఒట్టు వేసి చెబుతున్నారని, ఒకవేళ చేయకపోతే కనుక ఆయన తన సీఎం పదవికి 6లో ▶



## చిల్లపల్లి గ్రామం ఉపాధి కూలీలకు

# మజ్జిగ పంపిణీ చేసిన వంశీ తల్లి



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ గారి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం. అర్హులైన వారికి 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం జరిగిందని,500 గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేయడం జరిగిందని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత మిగతా గ్యారంటీలు కూడా అమలు కాబోతున్నాయని తెలియజేయడం జరిగినది . కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఉపాధి హామీ కూలీలకు 400 వేతనం ఇవ్వబడును. ఎన్నికల కోడ్ ముగియగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలియజేసినారుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మంథని పట్టణ నాయకులు, మహిళా ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు..

# పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

### గడ్డం వంశీ గెలుపు కోసం ఊరు ఊరు తిరుగుతూ ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గం మంథని మండలం గ్రామపంచాయితీలు పుట్టపాక గుంజపడుగు నాగారం సూరయ్యపల్లి లో గడ్డం వెంకటస్వామి (కాకా) మనుమడు, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తనయుడు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశి క్రిష్ణ కు మద్దతుగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలను కలిసి గడప గడప, ఇళ్లు ఇళ్లు తిరుగుతూ చేతి గుర్తు ఆరు గ్యారంటీల అవశ్యకతను కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యతను ఓటర్లను చైతన్య పరుస్తూ ప్రజలకు నిత్య జీవితంలో అవసరాల వినియోగం కోసం ఉపాధి కల్పన, విద్యా, వైద్య ఆరోగ్యం అందుబాటులోకి తెస్తాడని, పెద్దపల్లి లోక సభ స్థానాన్ని ఆయా రంగాలలో అభివృద్ధి పరుస్తాడని తెలుపడం జరిగినది.ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, సామాజిక సేవా కార్యకర్త జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అధ్యక్షులు గోషిక లింగయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల జ్ఞాని, కొంకటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో

## కార్పొరేటర్ రావుల శేషగిరి విస్తృత ప్రచారం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** మల్కాజ్‌గిరి ఎంపీగా బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం గాజులరామారం డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి రావు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు సాయినేతతో, కార్యకర్తలతో, మహిళానాయకురాళ్లతో కలిసి దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, పోచమ్మబస్తీ, నరసింహ బస్తి, కట్ట మైసమ్మ బస్తీలలో కార్పొరేటర్ రావుల శేషగిరి రావు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ డోర్ టు డోర్ స్టిక్కర్లు అతికిస్తూ ఈటెల రాజేందర్ గెలుపును ఆకాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పదేళ్ల మోడీ పాలనలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఎన్నో రకాల పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, మూడో సారి కూడా ప్రజలు మోడీకే పట్టం కడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి



**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో అర్జునయ్య 45 సంవత్సరాలు వృత్తిరీత్యా ట్రాక్టర్ కూలి అకస్మాత్తుగా మృతి చెందడంతో. మృతుని కూతురు సుప్రియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. మృతుడు వంటిపై గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులకి అనుమానం కలిగి ఫిర్యాదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో శివాని ఉస్మానియా హాస్పిటల్ కు పోస్టుమార్టం కోసం పంపినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# మట్టిలోని మాణిక్యాలను బయటకు తీద్దాం

### క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం
### గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి





**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** క్రీడలతో యువత మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, ఎంతో ఆరోగ్యకర జీవనాన్ని సాగించవచ్చని శుక్రవారం గూడూరులోని గూడూరు ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీపీ పిన్నింటి మందుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో అత్యున్నత స్థాయికి ఎదగాలని మట్టిలోని మాణిక్యాలను బయటకు తీయాలని నిర్వాహకులను కోరారు. గ్రామస్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో సత్తా చాటే విధంగా క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మూడు రోజులు సాగే టోర్నమెంట్లో ఆరు జట్లకు టి షర్ట్స్ ని ఎంపీపీ అందజేశారు.సుమారు లక్షల 50 వేల రూపాయలతో టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీపీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు ఎంపీపీని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు,మాజీ సర్పంచ్ లు బ్యాగరీ సత్తయ్య, కాట్నా రాజు, రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా, దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సదానంద్, జయేందర్ రెడ్డి, బొకుల రాజు, వెంకటేష్, శ్రీశైలం ,శ్రీరాములు, రాములు గౌడ్, దయ్యాల పాండు,సలీం, మధుసూదన్ రెడ్డి, నరేందర్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కావాలంటే

# జగన్ మోహన్ రెడ్డి సీఎంగా రావాలి

- నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా సంజీవన్న రావాలి
- సంజీవన్న అధిక మెజార్టీతో గెలవడం ఖాయం
- వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు
- దిగ్విజయంగా సాగుతున్న వైకాపా ఎన్నికల ప్రచారం





**ఓజిలి(ప్రశ్న న్యూస్)** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ఖాయమని.రాష్ట్రంలో ఏ రాజకీయ శక్తులు అడ్డుపడిన ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా, సులూరుపేట నియోజకవర్గం ముచ్చటకు మూడోసారిగా సులూరుపేట ఎమ్మెల్యేగా సంజీవన్న అత్యధిక మెజార్టీతో గెలవడం మంత్రిగా రావడం పక్కా అని రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి టిడిపి అడ్రస్ గల్లంతే చేయడం పక్కా అని ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరడం ఖాయం అని వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు, ఉప సర్పంచ్ వెంకటరమణ రాజు,ఏఎంసీ మెంబర్, వైకాపా సీనియర్ నేత వెంకట కృష్ణయ్య గౌడ్,క్రిస్టియన్ మైనార్టీ వింగ్ ప్రెసిడెంట్ గోవింద్ పోలయ్య,అన్నారు.శుక్రవారం ఓజిలి మండలం లోని పెద్ద పరియ, పెద్ద పరియరాచపాళెం గ్రామంలో సర్పంచ్ గోవింద సుధా ఉపసర్పంచ్ వెంకట రమణ రాజు నాయకులు కొండూరు దామోదర్ రాజు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో వైకాపా నాయకుల పూలవర్షంతో బ్రహ్మరథం పడుతున్నారు ప్రజలు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్తూ మే 13 తారీకున జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని , తిరుపతి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ మద్దెల గురుమూర్తి , సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి గా కిలివేటి సంజీవయ్య వారికి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి చెందాలన్న, పెద్ద పరియ రాచపాళెం పెద్ద పరియ గ్రామాలు అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని కిలివేటి సంజీవయ్యను, డాక్టర్ మద్దెల గురుమూర్తిని గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. ప్రచారానికి వెళ్తున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ ఆనందాన్ని చూస్తుంటే ప్రజలు వారిని ఆశీర్వదిస్తుంటే గెలుపు ఖాయం అవడం పక్కాగా ఉందని మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం గా వస్తారని, రాష్ట్రానికి మంత్రిగా సంజీవయ్య రావడం తధ్యమని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి లిరాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ప్రజలను మోసగించేందుకు వస్తున్న చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఎన్ని కూటములతో వచ్చినా ప్రజల అండ ఉన్నంతవరకు జగనన్నని సంజీవన్న ను గురుమూర్తి నీ ఏమీ చేయలేరన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా సంక్షేమ పథకాలు అందుతు న్నాయని రానున్న ఎన్నికలలో జగనన్నకు తమ ఓటు వేస్తామని ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నికల తర్వాత టిడిపి పార్టీ అడ్రస్ గల్లంతే అవుతుందని వారు తెలిపారు.

సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ను,తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దెల గురుమూర్తి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు, ఉపసర్పంచ్ వెంకట రమణ రాజు, ఏఎంసీ మెంబర్, వైకాపా సీనియర్ నేత వెంకట కృష్ణయ్య గౌడ్ ,పురుషోత్తం రాజు, క్రిస్టియన్ మైనార్టీ వింగ్ ప్రెసిడెంట్ గోవింద్ పోలయ్య,డి. దామోదర్ రాజు ,రాంమూర్తి రాజు , యల్లం రాజు ప్రసాద్ రాజు ,వెంకటరమణ రాజుపి. సుబ్బారాయులు, సచివాలయకన్వీనర్. డి.కవిత, దొమ్మరాజు దశరథ రామరాజు, బెల్లంపల్లి శ్రీనివాసులుశెట్టి, వెంకటరమణయ్య, (కెవి) వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ ఓజిలి వైసీపీకి బిగ్ షాక్

-వైకాపా నుండి తేదేపా పార్టీలోకి భారీ చేరికలు
- ఓజిలిమండలంలోనిఅత్తివరం,భట్లకనుపూరు
- మనవాళి,వజ్జావారిపాళెం పంచాయతీల నుంచి బారీ చేరికలు
- సొంతగూటికి చేరిన సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ఫణిందర్ రెడ్డిలు
- టీడీపీ కండువా కప్పుకున్న గున్నం సేవా ట్రస్ట్ అధినేత మధుసూదన్ రెడ్డి
- వైకాపా నాయకులు ముసులూరు కమలాకర్
- తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు
- నెలవల విజయశ్రీ గెలుపు కోసం కృషి చేస్తాం అంటూ భరోసా
- భారతీయ జనతా పార్టీ రాష్ట ఉపాధ్యక్షుడు నాయకు లు వాకాటి నారాయణరెడ్డి
- మాజీ ఎంపీ నెలవుల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం





**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఓజిలి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకులు వాకాటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఆధ్వర్యంలో భారీగా వైకాపా నాయకులు శుక్రవారం నాయుడుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి సమక్షంలో చేరారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకు లు వాకాటి నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ నియో జకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరసా రత్నం ఆధ్వర్యంలో వైసీపీనాయ కులు కనుమూరు గోపాల్ రెడ్డి,గున్నం సేవా ట్రస్ట్ అధి నేత మధుసూదన్ రెడ్డి కాటూరు ఫణీంద్ర రెడ్డి ఎద్దల శేఖర్ రెడ్డి,కోవూరు వెంకురెడ్డి,ఏలూరు అనిల్ రెడ్డి, ఎల్లు గురుమూర్తి,సుధీర్ నాయుడు గోపాల్ రెడ్డి అను చరులు శుక్రవారం నాయుడుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపిలో చేరారు.నెలవల సుబ్రహ్మణ్యం,పరసా రత్నం వారికి పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం,జన సేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.వర్గ విభేదాలకు తావు లేకుండా అందరితో కలిసి పనిచేసి విజయశ్రీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఓజిలి మండ లంలో అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఓజిలి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్,టిడిపి నాయకులు వేనాటి సతీష్ రెడ్డి,శిరసనం బేటి విజయ భాస్కర్ రెడ్డి,ఎద్దలధనుంజయ రెడ్డి,రావిపాడు సుబ్బా రెడ్డి, బచ్చల రవీంద్ర రెడ్డి,షేక్.ఖలీల్,పాడి వెంకట సుబ్బ య్య,తిరుమూరు సుధాకర్ రెడ్డి,చింతలపూడి సతీష్ చంద్ర,సుధీర్ రెడ్డి ముసులూరు శ్రీనివాసులు,తదితరు లు పాల్గొన్నారు.

## హాస్పటల్ కార్మికుడు శ్రీనివాస్ కుటుంబాన్ని

# ప్రభుత్వం ఆదుకోవాలి

**సిఐటియు ఎస్ఎఫ్ఐ సంఘాల డిమాండ్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఈరోజు అకాల మరణం చెందడం జరిగింది. సిఐటియు ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ శ్రీనివాస్ గత పది సంవత్సరాల నుండి మంథనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు ఈరోజు అకాల మరణం చెందడం బాధాకరమని అతనికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబానికి ఉన్న పెద్దదిక్కు కోల్పోవడంతో వారి కుటుంబం చిన్నాభిన్నం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ప్రభుత్వ ఉన్నత అధికారులు వారి యొక్క కుటుంబ పరిస్థితిని ఆలకించి అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లల ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు.వారి వెంట హాస్పటల్ యూనియన్ నాయకులు శ్రావణ్ , శ్రీకాంత, భారత్, శంకర్,రమ పాల్గొన్నారు.

# బలరాం నాయక్ నీ భారీ మెజారిటీతో

## గెలిపించాలని పిలుపునిచ్చిన వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు





**వాజేడు (ప్రశ్న న్యూస్ )** భద్రాచలం నియోజకవర్గ వాజేడు మండలంలోని టేకులగూడెం కృష్ణాపురం పేరూరు ధర్మవరం గ్రామాలలో దంతులూరి విశ్వనాథ్ ప్రసాద్ రాజు. ( బుద్ధరాజు ) ప్రసాద్ వర్మ రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వాజేడు కాంగ్రెస్ మండల నాయకులు.
మన బ్యాలెట్ నంబర్ 4 పై మీ అమూల్యమైన ఓటు వేసి బలరాం నాయక్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి అంటే మన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలి.బలరాం నాయక్ ఎంపీ గా, కేంద్ర మంత్రి గా ఉన్నప్పుడు మన భద్రాచలం నియోజకవర్గ ప్రాంతానికి రోడ్ సౌకర్యం మరియు ఆసుపత్రుల నిర్మాణం, వంతెనలు, గ్యాస్ కనెక్షన్లు, వెనుకబడిన తరగతుల వారికి మరియు ప్రాంతలకు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోఎన్నో రకాలైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మన బలరాం నాయక్ మళ్ళీ ఈసారి కూడా అవకాశం ఇచ్చి భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. వాజేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇంటింటి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దంతులూరి విశ్వనాథ్ ప్రసాద్ రాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దంతులూరి విశ్వనాథ్ ప్రసాద్ రాజు. ( బుద్ధరాజు ) ప్రసాద్ వర్మ రాజు. వాసు బాబు. తల్లడి ఆదినారాయణ. మల్లె దుర్గ. ఎస్కే కాజావలి. ఎస్కే షబ్బీర్ భాష. కళ్యాణ్ బాబు. రాణి మేకల రాంబాబు. చెన్నం రామ్మూర్తి గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ప్రజా సమస్యలను తీర్చడంలో

# రాగిడి లక్ష్మారెడ్డి కి సాటి లేరు

**: ఎండి. ముస్తాక్**



**ఉప్పల్ ( ప్రశ్న న్యూస్)** రామంతాపూర్ డివిజన్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకే డివిజన్ అధ్యక్షులు ఎండీ ముస్తక్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలు అని బీజేపీ పార్టీ చేసిన మోసలను ప్రజలకు వివరించారు.మల్కాజిగిరి ప్రజల బాధలు కష్టాలు తీరాలంటే కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డి ని గెల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ముస్తాక్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి మీద ప్రజలకు అపనమ్మకం ఏర్పడిందని, తెలంగాణలో మళ్లీ కెసిఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారని, చెరువులు, గుంటలు, ఎండిపోయాయని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఓటర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. వెంకటేష్,రవి, ఎండి. సిద్ధిక్,ఎండి.రబ్బానీ చింటూ బబ్లు,ఎండి.హనీఫ్ మహేష్ సాయి, శివ, సురేష్ ,ఆది కిషోర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మోడీ, కేసీఆర్‌లు చేసిందేమీ లేదు

**- బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారింది**
**- మల్కాజ్‌గిరిలో ఎంపీగా పట్నం సునీతరెడ్డిని ఆశీర్వదించండి**
**- షాపూర్‌నగర్ రోడ్‌షోలో సీఎం రేవంత్‌రెడ్డి**





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** పదేళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌లు తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదని ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్‌లో గురువారం రాత్రి మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్‌షో కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు, ధరల పెరుగుదల వంటివి అవలంభిస్తూ అరాచక పాలన కొనసాగిస్తున్నారని, పదేళ్లలో తెలంగాణకు మోడీ చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పదేళ్ల పాటు నియంత పాలన కొనసాగించారని, ఏ శాఖలో చూసినా తీవ్రమైన అవినీతికి పాల్పడుతూ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులకుప్పగా మార్చారని దుయ్యబట్టారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇటువంటి ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మోసగించారని విమర్శించారు. ప్రజలు విజ్ఞులని, అన్నీ గమనిస్తారని, అందుకే గడిచిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించారన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాభివృద్ధి జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకే తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల మేరకు 4 గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, మిగతా హామీలు కూడా పంద్రాగష్టులోపు పూర్తిచేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. గతంలో మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించి రాజకీయ భవిష్యత్‌కు బాటలు వేశారని, వారి నమ్మకాన్ని, రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, తనకు మల్కాజ్‌గిరితో ఎంతో అనుబంధం ఉందని, తనను ఆశీర్వదించినట్లే ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని ఎంపీగా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ రోడ్‌షోలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్

**- ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయం**



**సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో హోం ఓటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లాలో ఈ నెల 3 వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు అధికారులు హోం ఓటింగ్ కు అవకాశం కల్పించారు.ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కు పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. జిల్లా పరిధిలోనీ వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం వచ్చింది. ఒక్కో బృందం లో ప్రిసైడింగ్ అధికారి,సహాయ ప్రిసైడింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, పోలీస్ అధికారి, వీడియో గ్రాఫర్ లు మొత్తం 5 మంది ఉంటారు. అధికారిక వాహనంలో వీరు ఇంటింటికీ ఎన్నికల సామగ్రితో వెళ్లి హోమ్ ఓటింగ్ అవకాశం కల్పిస్తారు. ఇంటి వద్ద సాధారణ పోలింగ్ కేంద్రం మాదిరి ఏర్పాటు చేస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఓ తాత్కాలిక ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేస్తారు. ఓటరు దానిలోకి లోకి వెళ్లి బ్యాలెట్ పేపర్ పైన తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. ఆ తర్వాత బ్యాలెట్ పేపరును చిన్న కవరు (ఫామ్ 13బీ)లో ఉంచి ఎన్నికల అధికారికి ఇవ్వాలి. ఓటు ధ్రువీకరణ పత్రం ఫామ్ 13ఏ పైన సంతకం చేయాలి. ఆ రెండు ఫామ్‌లను పెద్ద కవరులో వేసి, ఓటును సీల్ చేస్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 9 మంది దివ్యాంగులు, 51 మంది వృద్దులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వేములవాడ నియోజకవర్గం లో 215 మంది దివ్యాంగులు, 62 మంది వృద్దులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రాల్లో

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిరిసిల్ల గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది, వేములవాడ లోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 97 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఎక్సైజ్ ఎస్ఐ కాళి ప్రసాద్ మృతి



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కాళి ప్రసాద్(58) అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసాద్ గత మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వచ్చారు. సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఇక్కడికి వస్తున్నట్లు సమాచారం. మృతునికి భార్య పిల్లలున్నారు. మృతికి సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న తన డిపార్ట్ మెంట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని జీయంఆర్ ఫంక్షన్ హాల్ లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల బూత్ కమిటీ సమావేశం జరిగింది. మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి, మాజీ ప్రోటెం స్పీకర్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి. కార్యకర్తల ఆదరణతోనే తనకు ఎంపి అభ్యర్థి గా పోటీ చేసేందుకు అవకాశం కలిగింది. ఓ ఉన్నత స్థాయి అధికారిగా 11 సంవత్సరాల అనుభవంతో నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రజల గుండెల్లో ఉండేవిధంగా అన్ని ప్రభుత్వాల్లో పని చేసిన అనుభవం తనకు ఉంది. భగవంతుడు నాకు ఉన్నత విద్య, ఓపిక అనుభవం ఇచ్చారు. ప్రజాసేవలో నిరంతరం ఉంటా . అధికారిగా ఉన్నప్పుడు ఎలాంటి తప్పు చేయలేదు. 100 కోట్ల తో వెంకటరామిరెడ్డి ట్రస్టు ద్వారా సేవలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. సేవ చేయడం కోసమే ప్రత్యక్ష రాజకీయాలలో వచ్చాను. ట్రస్టు ద్వారా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం . యువతకు స్కిల్ డెవెలప్ సెంటర్ ఉచిత శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్ కు బాటలు వేస్తాను. గెలిచిన 9 నెలల వ్యవధిలో కళ్యాణ మండపాలు కట్టిస్థా. రాజకీయంగా గ్రూపులు ఉండవు పదిరోజులు కష్ట పడితే గెలుపు మన సొంతమని అన్నారు.

## లోక్ సభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ.వి.ఎం.ల భద్రత లో భాగంగా

# స్ట్రాంగ్ రూమ్లు వద్ద పటిష్ట బందోబస్తు

**- కౌంటింగ్ రోజు మూడు అంచెల భద్రత ఏర్పాటు**
**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం తరువాత స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే ఈ.వి.ఎం.ల రక్షణ మరియు ఎన్నికల తరువాత కౌంటింగ్ రోజు కేంద్రం వద్ద పటిష్టమైన మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి లోని ఏజెంజ ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా, కౌంటింగ్ రూమ్స్ ఏర్పాట్లను రామగుండం కమిషనర్ అఫ్ పోలీస్ శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ,జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఎ.సి.పి. రమేష్ కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా రామగుండం సిపి మాట్లాడుతూ...... ఎన్నికల తరువాత కౌంటింగ్ ల సెంటర్ వద్ద భద్ర పరిచే ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్ ల భద్రత మరియు కౌంటింగ్ రోజు ల భద్రతలో భాగంగా నియోజక వర్గాల వారిగా బారికేడ్స్ ఏర్పాట్లు , సి.సి. కెమెరాలు ఏర్పాటు, అభ్యర్థులు, ఏజెంట్స్ ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు మరియు బందోబస్తు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని సిపి తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కౌంటింగ్ రోజున ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరుగకుండా మూడు అంచెల భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు,ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు, ఇతరత్రా పూర్తి సదుపాయాలు గురించి చర్చించడం జరిగిందని రామగుండం సిపి తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు

**కరీంనగర్** కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. తన సొంత సోషల్ మీడియాలో బండి సంజయ్ అనని మాటలను.. అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డింగ్అయన సృష్టించినట్లు పిర్యాదు. వెలిచాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు బీజేపీ నేత కొట్టె మురళీ క్రిష్ణ ఫిర్యాదు చేసారు. అయన ఫిర్యాదుపై కేసు నమోదు చేసారు.

# అనుమానాస్పదంతో ఎక్సైజ్ ఎస్ఐ కాళి ప్రసాద్ మృతి

**సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కాళి ప్రసాద్(58) అనుమానాస్పదంగా శుక్రవారం మృతి చెందాడు.ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసాద్ గత మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వచ్చారు.

సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు ఇక్కడికి వస్తున్నట్లు సమాచారం మృతునికి భార్య కొద్దిరోజుల క్రితం మరణించగా కుమారుడు, కుమార్తె పిల్లలున్నారు. మృతికి సంభందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.సమాచారం అందుకున్న తన డిపార్ట్ మెంట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## పది రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం

**నరసాపురం** పది రోజుల్లో ఎన్నికల కురుక్షేత్రం జరగనుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లో జరిగిన సిద్ధం సభలో మాట్లాడారు. జరగబోయే ఎన్నికలు ప్రజల భవిష్యత్తు పథకాలు కొనసాగింపన్నారు. జగన్ కు ఓటేస్తే పథకాలు కొనసాగింపని, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపు అని అన్నారు. చంద్రబాబు మరోసారి మోసం చేసేందుకు ఇస్తున్న హామీలను నమ్మవద్దన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు ఏమి చేశారని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఓటేస్తే కొండచిలువ నోటిలో తల పెట్టినట్లే అన్నారు. చంద్రముఖిని తలుపుతట్టి లక లక అనిపించినట్లే అన్నారు. సభకు జనం అశేషం గా తరలివచ్చారు

## వైస్సార్సీపీ నుంచి జనసేనలోకి వలసలు



**పరవాడ :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈదులపాక బోనంగి గ్రామం నుండి అధికార వైయస్సార్సీపీ నుండి జనసేనలోకి పలువురు చేరారు. ఈదులపాకబోనంగి గ్రామం వైస్-సర్పంచ్ మేడశెట్టి వెంకట రమణ -వెంకట సత్యవతిలు తమ బృందంతో పెందుర్తి లో గల సుజాతనగర్ నందు న్న పంచకర్ల నివాసంలో పంచకర్ల రమేష్ బాబుని కలిసి పలు ముఖ్య విషయాలు చర్చించిన అనంతరం అధికార వైయస్సార్సీపీ నుండి జనసేన పార్టీలో చేరడం జరిగింది.ఈ సంధర్భంగ పెందుర్తి జనసేన శాసనసభ అభ్యర్థి అయిన పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ కండువా వేసి మేడశెట్టి వెంకట రమణ -వెంకట సత్యవతిల బృందం ను జనసేన పార్టీ లోకి సాధరంగ ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఈధులపాక బోనంగి ఉప-సర్పంచ్ మేడశెట్టి వెంకట రమణ -సత్యవతిల తో పాటు ఈదులపాక బోనంగి మాజి ఉప -సర్పంచ్ బొద్దపు అర్జున నరసింగరావు, రాయి నీలబాబు, బొండా తారక రమేష్ కుమార్, మేడశెట్టి శంకర రావుల తో పాటు మరికొంత మంది జనసేన పార్టీ లో చేరారు.అనంతరం మేడశెట్టి వెంకట రమణ -సత్యవతి ల బృందం జనసేన పార్టీ లో కి చేరడానికి ముఖ్య పాత్ర పోషించిన జనసేన పార్టీ పరవాడ మండల అధ్యక్షులు మరియు ఈధులపాక బోనంగి గ్రామ సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసుల తో పాటు ఇతర జనసేన మండల, జిల్లా మరియు రాష్ట్ర ముఖ్య నాయకులుకు జనసేన పార్టీ లోకి చేరిన సందర్భంగ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరవాడలో వైస్సార్సీపీ అభ్యర్థులకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ పైల,మాజీ సర్పంచ్ చుక్కా

**పరవాడ** మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకు వెళ్లగా తమకు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం లో మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు గారిని మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ గారిని గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఉప సర్పంచ్,వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు,పరవాడ వార్డు మెంబెర్ లు వర్రీ పైడం నాయుడు, పైల హరీష్, వర్రీ లక్ష్మీ, పోతల అప్పల నాయుడు, పైల వెంకటరావు, వై.సి.పి ముఖ్య నాయకులు, వైస్సార్టుక్ జనరల్ సెక్రెటరీ పైల పైడం నాయుడు, వర్రీ భాస్కరరావు, రొంగలి అప్పల నాయుడు , చుక్క అప్పల నాయుడు , బండారు శ్రీనివాసరావు, బొడ్డు బుజ్జి,గండి మహేష్, వర్రీ హరి బొంకులదిబ్బ యూత్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌ను గెలిపించండి

**పరవాడ** పెందుర్తి నియోజక వర్గం ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబును మరియు అనకాపల్లి పార్లిమెంట్ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ బాబు ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఎక్స జడ్పీటీసీ పైల జగన్నాథ రావు గారు కోరడం జరిగింది. పరవాడ మండలం రావాడ గ్రామ పంచాయితి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న మహిళలు తో సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచకర్ల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయుకులు మాసవరపు అప్పల నాయుడు, వియ్యపు చిన్నా మండల తెలుగుదేశం (పార్టీ అధ్యక్షులు), మోటూరు సన్యాసి నాయుడు (సర్పంచ్),సారిపల్లి జోగి నాయుడు,మోటూరు హరి బాబు ( వార్డ్ మెంబర్), మొల్లి గంగాధర్ (వార్డ్ మెంబెర్),బండారు అప్పల నాయుడు (మాజీ వార్డ్ మెంబెర్), మేడిశెట్టి మాణిక్యం,మోటురు కాశీ, మోటూరు సూరిబాబు, మోటూరు అప్పారావు, మోటురు అప్పల రాజు ద్వార పూడి సంతోష్, చుక్క తాతా రావు , తోట రాము,యర్రనీ శెట్టి శ్రీను,మొల్లి బాలాజీ మరియు మహిళలు ,టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయుకులు కార్యకర్తలు,అందరూ పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ భేటీ

**బద్వేలు** బద్వేలు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పీఎం కమలమ్మ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. గురువారం కడప అన్నమయ్య జిల్లాల పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడుతో అదే రోజు రాత్రి కమలమ్మ భేటీ కావడం జరిగింది. మరో రెండు రోజుల్లో ఆమె తెలుగుదేశం పార్టీలో చేరడం లాంచనమే. కమలమ్మతోపాటు ఆమె భర్త ప్రభాకర్ కుమారుడు చంద్రబాబును కలిశారు. బద్వేల్ అసెంబ్లీ రిజర్వ్ అయిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో బద్వేలు అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.

అప్పటినుంచి ఇప్పటివరకు ఆమె కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా బద్వేల్ నుంచి పోటీ చేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమెను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన విజయ జ్యోతి కి కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు దీంతో కమలమ్మ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీతో అంటీ అంటున్నట్లు ఉన్నారు. బద్వేలు అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి వచ్చినప్పుడు ఆమెను కలిశారు అంతకుముందు కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా షర్మిలారెడ్డి నామినేషన్ వేస్తున్నప్పుడు కడపలో ఆమెతో కమలమ్మ కలిసి అభినందన తెలిపారు ఆ తరువాత కాంగ్రెస్ పార్టీతో పెద్దగా సంబంధాలు పెట్టుకోలేదు. తాజాగా కమలమ్మ తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకొని బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ రెడ్డితో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం గౌరవం ఇస్తామని మాట ఇవ్వడంతో ఆమె కడప ఎయిర్ పోర్ట్ లో గురువారం రాత్రి చంద్రబాబు నాయుడుతో కలిశారు ఆయనకు తన అభిప్రాయాన్ని చెప్పారు కమలమ్మ తెలుగుదేశం పార్టీలో చేరితే కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకు మరింత బలం చేకూరినట్లే.

# పేదలకు అధికారం ధ్యేయంగా కూటమి అభ్యర్థులను గెలిపించండి

**అవనిగడ్డ** పేద వర్గాలకు అధికారం ధ్యేయంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని దక్షిణ భారతదేశపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగం కన్వీనర్ దాసరి రాము పిలుపునిచ్చారు. శుక్రవారం అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాము విలేఖరులతో మాట్లాడారు. అణచబడిన, అణగారిన వర్గాల ప్రతినిధులుగా మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ లు పనిచేస్తారని, రాష్ట్రంలో అరాచకశక్తుల పాలన అంతం చేసేందుకు అందరూ సంసిద్దంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వనరులు సక్రమంగా ఉండి సద్వినియోగం చేసుకోకపోగా, ఆ వనరులను దోపిడీ చేస్తున్నారని, అటువంటి శక్తుల ఆట కట్టించేందుకు కేంద్రప్రభుత్వం సహకారం అనివార్యం అయ్యిందని అన్నారు.గతంలో తమిళనాడు నుండి విడిపోయి మద్రాసును వదులుకున్నామని, తెలంగాణ నుండి విడిపోయి హైదరాబాద్ ను వదులుకున్నామని, ఈ కారణంగా వేలాది కోట్లు నష్టపోవడంతో రాష్ట్ర పాలకులు రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక, మట్టి దోపిడీ చేయడం ద్వారా సంపాదించిన సొమ్మును ఎన్నికలలో వ్యయం చేసేందుకు జగన్ రంగం సిద్ధం చేసుకున్నారని, ముఖ్యంగా పిఠాపురం లో పవన్ కళ్యాణ్ ని ఓడించేందుకు జగన్ వేల కోట్లు ఖర్చు పెట్టాడుతున్నారని అన్నారు.ఆదాయ వనరులను వదిలి అప్పులు చేసి పప్పు బెల్లాల్లాగా ప్రజలకు పంచిపెట్టడం ప్రమాదకరమని అన్నారు. సంక్షేమ పథకాలు ఎవరు అధికారంలో ఉన్నా అమలుచేస్తారని అన్నారు. కేవలం సంక్షేమాన్ని మాత్రమే చూడకుండా పరిపాలనను చూసి రానున్న ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు. జనసేన పార్టీ పేద వర్గాలకు అధికారం అందాలనే పెద్ద ఆశయంతో పార్టీ ఏర్పాటుచేసారని, అటువంటి జనసేన పార్టీకి ఓటు వేసి పేదలను, బడుగు బలహీన వర్గాల వారిని చట్టసభలకు పంపాలని కోరారు. గతంలో బడుగు బలహీన వర్గాల వారికి 110 సీట్లు ఇచ్చిన ఘనత ఒక్క ప్రజారాజ్యం పార్టీకి మాత్రమే దక్కింది అన్నారు. కానీ బడుగులకు రాజ్యాధికారం రానివ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. ఇప్పటికైనా అటువంటి ఆశయాలతో ప్రారంభించబడిన జనసేన పార్టీ కి అందరూ అండగా నిలబడాలని కోరారు. 2004 లో తెనాలి పార్లమెంట్ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ ల కాంబినేషన్ లో అవనిగడ్డ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి జరిగిందని, మళ్ళీ దాదాపు 20 సంవత్సరాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ మళ్ళీ కుదిరిందని, రానున్న ఎన్నికలలో మచిలీపట్నం పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండలి బుద్ధప్రసాద్ లకు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ఓటు హక్కుని వినియోగించుకోవాలని, ఓటు హక్కుని వినియోగించుకోకపోతే చనిపోయిన వారితో సమానమని రాము అన్నారు. కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం గురించి విలేఖరులు ప్రశ్నించగా, ముద్రగడ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమేనని, కుల నాయకుడిగా ముద్రగడను ప్రస్తావించవద్దని రాము కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన6 కార్యదర్శి లకనం నాగాంజనేయులు, ఎస్సీ సెల్ నాయకులు మాచవరపు ఆదినారాయణ, కొల్లూరి వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు లుక్కా పిచ్చయ్య, మైనారిటీ సెల్ నాయకులు షేక్ బాబావలి, మొఘల్ మురాద్,యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, యానాది మహానాడు నాయకులు నక్కా విజయబాబు, చిలకలపూడి పాపారావు, బాదర్ల లోలాక్షుడు, ఆర్యవైశ్య ప్రముఖులు మానేపల్లి రాజేంద్ర వరప్రసాద్, దిరిశం బాలకోటయ్య, మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్, మెగావతు గోపి, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మదుపల్లెలో గిడ్డి ప్రచారం

**కోనసీమ** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ విస్తృత ప్రచారం చేస్తున్నారు. పి . గన్నవరం నియోజకవర్గ పరిధిలోని మదుపల్లె, చింతన లంక, వెలవలపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. ఉమ్మడి కూటమి మేనిఫెస్టోని ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన చెప్పారు. జగన్ పాలన చరమగీతం పాడాలనే లక్ష్యం ప్రతి ఒక్కరులను కనిపిస్తోందని ఆయన చెప్పారు.

## తిరుమలలో వేసవి ఏర్పాట్లు

**తిరుమల** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు చలువుపందిళ్లు, కూల్ పెయింటింగ్ లు ఏర్పాటు చేయడంతో పాటు వేసవి సెలవులు దృష్ట్యా పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా భక్తులకు ఎప్పటికప్పుడు సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తున్నట్లు టీటీడీ ఈఓ ధర్మారెడ్డి చెప్పారు... తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో డయల్ యువర్ ఈఓ కార్యక్రమం జరిగింది, వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 30 మంది భక్తులు ఫోన్ కాల్ ద్వారా పలు ఫిర్యాదులు, సూచనలు చేసారు..భక్తుల కోరిక మేరక సాధ్యమైనంత వరకు అన్నివిధాల సౌకర్యాలు టీటీడీ కల్పిస్తుందని ఈఓ అన్నారు....ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మిక సంస్థైన టీటీడీ భక్తులకు సదుపాయాలు కల్పించడంతో పాటు విద్య వైద్య సేవలను ఉన్నత ప్రమాణాలతో ప్రజలకు అందజేస్తున్న విషయాన్ను ధర్మారెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసారు...కాగా గడిచిన ఏప్రిల్ నెలలో శ్రీవారిని 20.17 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని, భక్తుల కానుకలతో శ్రీవారికి రూ 101.63 కోట్లు హుండీ ఆదాయం సమకూరిందని...94.22 లక్షల లడ్డూలు భక్తులకు విక్రయించినట్లు...8.8 లక్షల మంది భక్తులు శ్రీవారికి తలనీలాలు సమర్పించినట్లు ఈఓ వివరించారు.

## సత్య వేడు ప్రజల కోసం వెనకడుగు వేసే ప్రసక్తే లేదు

**- ప్రచారంలో సక్సెస్ దిశగా దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి రమేష్ బాబు**

**సత్యవేడు** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో స్వతంత్ర అభ్యర్థి (చెరుకులు రైతు గుర్తు) రమేష్ బాబు దంపతుల విస్తృత ప్రచారంచేస్తున్నారు.

ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అభివృద్ధి కోరుకుంటున్నారు కాబట్టి రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేసుకోగలుగుతున్నాం. అధికారం ఉంటే మరింత మెరుగుగా ప్రజాసేవ చేయగలనని నమ్మకంతో ప్రత్యక్ష రాజకీయాల వైపు అడుగులేసి మొట్టమొదటిసారి సత్యవేడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న...నా చిత్తశుద్ధిని ప్రజలు నమ్ముతున్నారు. నా స్థాయికి మించి నేను సత్యవేడు నియోజకవర్గ ప్రజల సేవకు అంకితం అవుతా....ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదు..అని తెలిపారు

## పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)పై హత్యాయత్నం కేసు

**మచిలీపట్నం** మచిలీపట్నం వైసీపీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)పై హత్యాయత్నం కేసు నమోదు అయింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ డివిజన్ జనసేన నేత కర్రి మహేష్ ఇంట్లోకి పేర్ని కిట్టు అనుచరులు చొరబడి దాడి చేసినట్లు పిర్యదు. పేర్ని కిట్టు ఎన్నికల ప్రచారంలో ఘటన.ఈ కేసులో మొత్తం ఆరుగురిపై హత్యాయత్నం కేసు నమోదు అయింది. ఏ1 గా పేర్ని కిట్టుని చూపించారు. చిలకలపూడి గాంధి,చిలంకుర్తి వినయ్,శీనయ్య,ధనబాబు,లంకే రమేష్ లపై కూడా హత్యాయత్నం కేసు నమోదు అయింది. ఈ కేసులో జనసేన నేత కర్రి మహేష్ పై కూడా పోలీసులు కేసు నమోదు చేసారు. కర్రి మహేష్ తో పాటు మరో ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసారు. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో కులం పేరుతో దూషించారని వైసీపీకి చెందిన దళిత మహిళ డి నాగలక్ష్మి ఫిర్యాదు చేసింది.

## ఉమ్మడి అభ్యర్థి బీవీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

**- మార్పు, అభివృద్ధి, రాష్ట్ర సంక్షేమమే కూటమి ధ్యేయం**



**కర్నూలు** ఉమ్మడి అభ్యర్థి బీవీ జయ నాగేశ్వర రెడ్డి గెలుపు కోసం టిడిపి జనసేన బీజేపీ పార్టీలకు చెందిన ప్రతి కార్యకర్త ఐక్యతతో కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఉమ్మడి పార్టీల నాయకులు బేతాళ బడేసా, యన్ వి రామంజి నేయులు, గానిగ బాషా, షేక్షవలి మహేష్ తెలిపారు, జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జి రేఖగౌడ్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన గోనెగండ్ల లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గర జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎవరు పడితే వారు జనసేన పార్టీ నాయకులని చెప్పుకుంటూ వారి స్వలాభం కోసం ఇతర పార్టీలలో చేరుతున్నట్లు ప్రజలను జనసేన కార్యకర్తలకు తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారి కుటిల రాజకీయాన్ని తరిమికొట్టి మేమంతా ఒక్కటే అనే నినాదంతో ప్రజలతో మమేకమై బీవీ గెలుపు కోసం పనిచేస్తామన్నారు, అధికార పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఏవిధంగా ఉమ్మడి పార్టీల ఓట్లు చిల్చాలి అనే పనిలో వారు పూర్తిగా నిమగ్నమై కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపారని వాటిని బలంగా తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు, అధికార పార్టీకి ఓటమి తప్పదని డబ్బులు ఎరవేసి వలసలను ప్రోత్సహిస్తున్నా ఓటమి భయం మాత్రం వెంటాడుతునే ఉందన్నారు, ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో అధికారం కూటమిదే ఎమ్మిగనూరు విజయం బీవీ జయ నాగేశ్వర రెడ్డి దే అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు డీలర్ ఫక్రుద్దీన్, రహంతుల్లా, జనసేన నాయకులు, మాలిక్, ఖాసిం సాహెబ్, సుభాన్, ఇస్మాయిల్, దూద్ పీరా, బీజేపీ నాయకులు, మహేష్, ముని స్వామిగౌడ్,

## ఫ్యాన్ గుర్తుకే ఓటు వేద్దాం బుట్టా రేణుకని గెలిపించుకుందాం



**ఎమ్మిగనూరు :** పట్టణంలోని 21 వ వార్డ్ లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకమ్మ ఆదేశాల మేరకు 21 వార్డు ఇంచార్జ్ తార రాజశేఖర్ మరియు వార్డ్ కన్వీనర్ సయ్యద్ చాంద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరిస్తూ ప్రతి అక్క చెల్లెమ్మలకు అన్నగా, చేనేతలకు తోడుగా నిలుస్తూ మనల్ని ప్రగతి బాటలో నిలిపే ఏకైక వ్యక్తి జగనన్న మాత్రమే అని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రభుత్వంలో జరిగే అభివృద్ధిని వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మన ఎమ్మెల్యేగా బుట్టా రేణుకమ్మ గారిని 50వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు మరియు ఎంపీగా బీవై రామయ్య గారిని గెలిపించుకోవాల్సిందిగా కోరారు. ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించాలని అభ్యర్థించారు ఈ ప్రచారంలో నాయకులు కన్వీనర్ శివ కో కన్వీనర్ రాజేష్ విజయ్ శంకర్ యూత్ నాయకులు ఇలాహి ,ఈ ప్రచారంలో సచివాల యం కన్వీనర్లు మరియు గృహ సారధులు తాహెర్ యూనిస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై రాద్ధాంతం చేస్తున్న చంద్రబాబు నాయుడు

**- మంత్రి పెద్దిరెడ్డి**

**పుంగనూరు** చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ల్యాండ్ ఓనర్లకు మంచి చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి. చిలువలు పలువులుగా మాట్లాడుతూ సుప్రయోజనానికి తీసుకొచ్చారంటున్నారు.రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి భూములంతా తీసుకుంటాడా ఇలాంటి మాటలు విపక్షాలకు తగువు.

ఈ యాక్ట్ పేదల కోసం ల్యాండ్ రైట్స్ ప్రొటెక్షన్ కోసమే తెచ్చాం. ఈ యాక్ట్ ని ఇంప్లిమెంట్ చేస్తాం తప్ప రద్దుచేయం.చంద్రబాబు నాయుడు వచ్చేది లేదు ఈ ఆక్ట్ రద్దు చేసేది లేదు.చంద్రబాబు నాయుడు ఒకటో సంతకం రెండో సంతకం అంటున్నాడని అన్నారు. పెన్షన్లు అందక ఓ వృద్ధుడు గ్రామ సచివాలయానికి వెళ్లి వడదెబ్బతో చనిపోయాడు. ఈ పాపాలన్నీ చంద్రబాబు నాయుడు వల్లే జరుగుతున్నాయి. వాలంటీర్లు పెన్షన్ ఇవ్వకూడదని ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేసి ఆపించిన ఘనత చంద్రబాబుదే. కుట్రపూరితంగా నిమ్మగడ్డ రమేష్ తో ఈ పిటిషన్ వేయించాడు. ఈ పాపమంతా చంద్రబాబు నాయుడు కే చెందుతుంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కేవలం 34 లక్షల పెన్షన్లు మాత్రమే ఇచ్చేవారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 66 లక్షల పెన్షన్లు ఇచ్చారు. 66 లక్షల మందికి ఏకకాలంలో బ్యాంకుల్లో పెన్షన్ ఇచ్చే పరిస్థితి ఉండదు. వాలంటీర్ల వ్యవస్థ ఉంటే ఎంతో సౌలభ్యంగా ఇంటి వద్ద పెన్షన్లు పంపిణీ చేసాం. వాలంటీర్లు వ్యవస్థ లేకపోవడంతో వృద్ధులంతా ఎండలకు పిట్టలు రాలిపోయినట్లు రాలిపోతున్నారు. ఈ పాపమంత చంద్రబాబు నాయుడు దే తప్పనిసరిగా ఈ ప్రాయశ్చితాన్ని అతను అనుభవించక తప్పదని అన్ననారు.

## రైతులను నిజమైన నేస్తం జగన్

**ఆచంట** రాష్ట్రంలో రైతులకు నిజమైన నేస్తంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఉన్నారని అచట వైస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు అన్నారు. ఆచంట మండలం అయోధ్యలంక, మర్రిమూల, రావిలంక , పుచ్చల్లంక, నక్కిల్లంక ,పల్లి పాలెంలో ఆచంట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా గ్రామంలోని రైతులను ప్రత్యేకంగా కలసి జగన్ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంక గ్రామాల్లో వరదల సమయంలో లంక గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారు.వారి సమస్యల పరిష్కరించేందుకు సొంత ఖర్చులతో పడవలు మెడికల్ క్యాంపులు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే పశువులకు దాణా లాంటి సదుపాయాలు కల్పించడం జరిగింది

.గత టిడిపి ప్రభుత్వంలో కరెంట్ సర్వీస్ సదుపాయం లేక పోయినా పట్టించుకోలేదు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కారం చెయ్యడం జరిగింది. 80 కోట్ల రూపాయలు నిర్మించాల్సిన వంతెన బ్రిడ్జి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేసి చూపిస్తాము.పడి సంవత్సరాలు ఎమ్మెల్యే పనిచేసిన పితాని సత్యనారాయణ లంక గ్రామాల ప్రజల ఇబ్బందులను చూసిన దాఖలాలు ఉన్నాయా.ఆచంట నియోజక వర్గంలో 54 గ్రామాల్లో ప్రజలందరి అండదండలు తమకే ఉన్నాయి,వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయం.వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రకృతి విపత్తులు వస్తే వెంటనే ఉచితంగా విత్తనాలు అందించడంతో పాటు రైతులకు నష్టపరిహారాన్ని అందించేవారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు కూటమి కట్టి రైతులపై కపటప్రేమ చూపిస్తున్నాడని, నమ్మవద్దని కోరారు.ఎమ్మెల్యేగా ఆయనకు, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు.

## సినీ నిర్మాత బండ్ల గణేష్ మీద క్రిమినల్ కేసు



**హైదరాబాద్** సినీ నిర్మాత బండ్ల గణేష్ మీద క్రిమినల్ కేసు నమోదమయింది. ఫిలిం నగర్ లో హీరా గ్రూపు సీ ఈ ఓ నౌహీరా షేక్ కి చెందిన రూ. 75 కోట్ల విలువైన ఇల్లు బండ్ల గణేష్ కబ్జా చేసినట్లుచ పిర్యాదు. ఇంటినీ ఖాళీ చేయమని అడిగేందుకు వెళ్ళిన నౌహేరా షేక్ ను నిర్బంధించి బెదిరింపులకు గురిచేసినట్లు ఫిర్యాదు. ఫిబ్రవరి 15 న ఘటన జరిగింది. ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోగా ఫిలిం నగర్ పోలీసులు, నౌహెరా షేక్ మీద కేసు నమోదు చేసారు. ఈ వ్యవహారంపై నౌహీరా షేక్ తాజాగా డీజీపీకి ఫిర్యాదు చేసారు. ఉన్నతాధికారుల ఆదేశంతో బండ్ల గణేష్ మీద ఐపిసి 341,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.

## కాపుల ఆత్మీయ సమావేశంలో వైకాపా అభ్యర్థులు

**విజయవాడ** కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరులో కాపుల ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి కాపులకు పెద్ద పీట వేశారని ఎవరు ప్రవేశ పెట్టలేని కాపు నేస్తం ప్రవేశపెట్టి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. రంగాని అతి దారుణంగా హత్య చేయించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని, అటువంటి వ్యక్తికి కాపులు ఓటేస్తే రంగా ఆత్మ శోభిస్తుంది అని అన్నారు. రంగా గొప్ప వ్యక్తి అని పేదలకు పట్టెడ అన్నం పెట్టిన మహనీయుడు రంగా అని అన్నారు. కాపులకు సముచిత స్థానం కల్పించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. ఏడ్చి చంద్రబాబు నాయుడు దగ్గర బోడె ప్రసాద్ సీటు తెచ్చుకున్నాడని కొన్నిచోట్ల గొడవకు ప్రేరణ కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని అటువంటి చర్యలు మానుకోవాలి అని జోగి రమేష్ అన్నారు.

## తన తండ్రి లాగే నన్ను ఆశీర్వదించండి మరింత సేవ చేస్తా

**- చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**చంద్రగిరి** మన ఊరికి మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గం లోని చిగురువాడ పంచాయతీలో పర్యటించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా స్వాగతం పలికారు మోహిత్ రెడ్డికి. గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వైసిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు .వేల కోట్ల రూపాయలు అభివృద్ధి తో పాటు చిగురువాడకు అనేక సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. తన తండ్రి లాగానే నన్ను కూడా ఆదరించి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. గత 40 ఏళ్ల పైగా చేయని అభివృద్ధి ఈ 5 సంవత్సరాలలో చేశామని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పంచాయతీనీ మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు

## దాడులతో గెలుస్తామనుకోవడం అవివేకం

**మచిలీపట్నం** మచిలీపట్నంలో ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని ఎంపి వల్లభనేని బాలశౌరి ప్రశ్నించారు. వైసిపి నుండి జనసేనలోకి భారీగా కార్యకర్తలు చేరారు. స్థానిక మచిలీపట్నం వల్లభనేని బాలశౌరి నివాసంలో పెదయదర,వాడపాలెం గ్రామానికి చెందిన గ్రామస్థులు జనసేన పార్టీలో చేరారు. అలాగే వల్లభనేని బాలసౌరి మర్యాద పూర్వకంగా కలిసి ఎల్ఐసి ఉద్యోగులు, న్యాయవాదులు కూటమికి మద్దతు తెలిపారు. అనేక మంది జనసేన టిడిపి విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. మచిలీపట్నంలో గత ఐదేళ్ల నుంచి ప్రజాస్వామ్యం లేదు. దాడులు చేస్తే వాళ్లు గెలుస్తామని అనుకోవడం అవివేకం. ప్రజలు గమనిస్తున్నారు...మే 13 వ తారీఖున తమ ఓటుతో సమాధానం చెబుతారన్నారు. ప్రతి ఒక్క దాన్ని సరి చేస్తామని ఎంపి వల్లభనేని బాలశౌరి హామి ఇచ్చారు.

## సీఎం జన జాతరకు ఏర్పాట్లు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లిలో ఈరోజు మధ్యాహ్నం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా సీఎం రేవంత్ రెడ్డి జన జాతర బహిరంగ సభ జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు నాయకులు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జన జాతర సభకు ప్రజలు భారీగా తరలి రాను ఉండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మామ కోసం కోడలు ప్రచారం

**ఖమ్మం** ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హీట్ నడుస్తోంది. ఓవైపు భానుడి భగభగలు రాష్ట్రాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కానీ ఈసారి ఎలాగైనా గెలవాలని అన్ని పార్టీలు మండే ఎండలను లెక్కచేయకుండా ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. పోటీలో నిలబడిన నేతలు ఓటర్లను ఆకట్టుకునేందుకు విభిన్న పద్ధతులను అనుసరిస్తున్నారు. ఓటర్ల మనసులు గెలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రోడ్ షోస్, బహిరంగ సభలు నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.ఖమ్మం లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డి కోసం ఆశ్రిత ప్రచారం చేస్తున్నారు. ఈసారి ఖమ్మం లోక్ సభ స్థానం మీద ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఈ స్థానంపై తీవ్రస్థాయిలో పోటీ ఉంది. ఓవైపు బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీ చేస్తున్నారు. అలాగే ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. హీరో విక్టరీ వెంకటేశ్ ల వియ్యంకుడు రామసహాయం రఘురామ రెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. అయితే రాఘురామరెడ్డి కోసం

వెంకటేశ్ ప్రచారం చేస్తు న్నారని టాక్ వినిపించింది. కానీ వెంకీకి బదులుగా ఆయన పెద్ద కూతురు ఆశ్రిత ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్నారు. నేడు ఖమ్మంలో నిర్వహించిన మీటింగ్?లో ఆశ్రిత పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని సమావేశానికి హాజరైన ఆశ్రిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి అందు రు ఓటు వేసి రఘురామరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఆశ్రిత ఎన్నికల ప్రచార వీడియో నెట్టింట వైరలవుతుంది. అయితే ఎన్నికల ప్రచారం వెంకటేశ్ పాల్గొంటారా ? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదు

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గోన్నారు. రఘునందన్ రావు మాట్లాడుతూ వందల కోట్లు దోచుకుని లిక్కర్ మాఫియా కవిత జైలుపాలైంది. ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. గత ప్రభుత్వం ఇచ్చిన రూ. 2వేల పెన్షన్ ను రూ. 4 వేలు చేస్తామని చెప్పి 5 నెలల గడుస్తున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే 2 లక్షల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పి చేయలేదు. లంక బిందెలు దొరుకుతాయనుకుంటే ఖాళీ కుండలు ఉన్నాయని చెప్పడం ఎంతవరకు సమంజసం. ముఖ్యమంత్రి కనిపించే దేవుళ్ల పైన ఒట్లు వేయడం అతని నైజం. ఒక పరిశ్రమ వద్ద కవిత వందల కోట్లు కాజేసి ఢిల్లీ లో లిక్కర్ దుకాణం పెట్టి దానికి ప్రతిఫలమే ఈరోజు తీహార్ జైల్లో కవిత. వెంకట్రాంరెడ్డి గతంలో ఒక జిల్లా కలెక్టర్ గా ఉండి ఎక్కడ దొరికితే అక్కడ అసైన్డ్ మెంట్ భూములు లాక్కొని కోట్ల రూపాయలకు మింగేశాడని అన్నారు.రాజాసింగ్ మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు రఘునందన్ రావు ను అసెంబ్లీకి పంపిస్తే అధికార పక్షానికి ముచ్చెమటలు పట్టించాడు. 10 సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రం ఇంత అభివృద్ధి జరిగిందంటే నరేంద్ర మోడీ పుణ్యమే .

ఈరోజు బిజెపి ప్రభుత్వ ధ్యేయం 400 ఎంపీ సీట్లు అన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నాము. దేశంలో తీవ్రవాదులను లేకుండా చేయడమే బిజెపి లక్ష్యం. మూడు నెలలో మూడు పార్టీలు మారిన వ్యక్తికి ఈరోజు ఎంపీ టికెట్ ఇవ్వడంసిగ్గుచేటు. బీసీ నాయకుడు అని చెప్పి ప్రజలను మోసం చేయడం ఎంతవరకు సమంజసం. బీసీ నినాదమే ముందుకు వస్తే ఎంతమంది బీసీలకు టికెట్ ఇచ్చావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సామాజిక వర్గానికి చెందిన నీ బంధువులకు ఎంతమందికి టికెట్లు ఇచ్చావో మాకు తెలుసనిఅన్నారు.

## తాము చేసిన అభివృద్ధి తమను గెలిపిస్తుంది

**- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్** చేసిన అభివృద్ధి తమను గెలిపిస్తుందన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్ పేట లో సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి పద్మారావు గౌడ్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారుర. తలసాని మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాల పాలనలో హైదరాబాద్ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశాము. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపిస్తుంది. మేము ఏం చేశామో చెప్పి ఓట్లు అడుగుతాం. వేరే పార్టీలు జలకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని అన్నారు.

## ఆపరేషన్ చిరుత సక్సెస్

**హైదరాబాద్ :** ఐదు రోజుల క్రితం హఐదరాబాద్ శివారు శంషాబాద్ విమానాశ్రయంలోకి వచ్చిన చిరుత ఎట్టకేలకు రాత్రి బోనులో చిక్కిందని అటవీ సంరక్షణ ప్రధానాధికారి ప్రకటించారు. గత కొన్ని రోజులుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో చిరుత సంచారం జరుగుతుండటంతో ఎయిర్ పోర్టు సిబ్బందితో పాటు చుట్టు పక్కల గ్రామస్థులు కూడా భయాందోళనలకు గురయ్యారు. నాలుగు రోజుల క్రితం ఎయిర్ పోర్టు రన్ వేపై చిరుత కనిపించడంతో అటవీ శాఖ అధికారులకు ఎయిర్ పోర్టు అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన అటవీ శాఖ సిబ్బంది చిరుత కోసం వేట మొదలుపెట్టారు.అనుమానిత చిరుత సంచార ప్రాంతాలను గుర్తించిన అధికారులు, ప్రత్యేకించి ఇరవై ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఐదు బోన్లను ఏర్పాటు చేశారు. బోన్లలో మేకలను ఎరగా ఉంచారు. ఒకానొక దశలో చిరుత బోను వరకూ వచ్చి వెనకి వెళ్లిపోతుండటంతో చిరుత చిక్కలేదు. అయితే గురువారం (మే2వ తేదీ) రాత్రి మాత్రం మేకను ఆహారంగా తినేందుకు వచ్చిన చిరుత ఎట్టకేలకు బోనులో చిక్కింది. దీంతో కొంతకాలంగా టెన్షన్ పెట్టిన చిరుత ఎట్టకేలకు బోనులో పడటంతో ఇటు అటవీ శాఖ అధికారులతో పాటు చుట్టుపక్కల గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.శంషాబాద్ విమానాశ్రయంలోకి వచ్చిన చిరుత బోనులో చిక్కిందని అటవీ సంరక్షణ ప్రధానాధికారి ఆర్ఎం డోబ్రియల్ తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుంచి చిరుతను నెహ్రూ జూ పార్క్ తరలించారు. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి ఒకరోజు పాటు పర్యవేక్షణలో ఉంచుతామని డోబ్రియల్ తెలిపారు. తర్వాత అడవిలో విడిచి పెడతామని పేర్కొన్నారు. ఐదురోజులుగా చిరుతను బంధించడం కోసం శ్రమించిన రంగారెడ్డి జిల్లా డీఎఫ్‌వో సుధాకర్ రెడ్డి, ఎఫ్‌డీవో విజయనంద్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆంధ్రను అమెరికా చేస్తా

**విశాఖపట్టణం :** నా ప్రసంగానికి లక్షల మంది జనం వచ్చేవారు. నేను వెళ్తే అమెరికా ప్రెసిడెంట్ నా కోసం ఎదురు చూసేవాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పట్లోనే నేను కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చాను. లక్షల మందికి ఉపాధి కల్పించాను. నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. మరో అమెరికా లాగా మార్చుతాను. నేను నెలకొల్పిన ప్రజాశాంతి పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి. నన్ను అసెంబ్లీకి పంపించండి. మీ సమస్యలు మొత్తం పరిష్కరిస్తాను" ఇలా ఏపీలో వినూత్న పద్ధతిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్.. ఉన్నట్టుండి ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు.. ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అన్ని పార్టీలు మేనిఫెస్టోలు ప్రకటిస్తున్నాయి. ఇటీవల జగన్మోహన్ రెడ్డి, మొన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో.. కేఏ పాల్ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.కేఏ పాల్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో ఏపీ ప్రజలపై వరాల వర్షం కురిపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలకు పోటీగా దశరత్నాలను ఏపీ ఓటర్లపై కురిపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగులకు ప్రతినెల 6 వేల రూపాయల భృతి, ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్య, వైద్యం, మహిళలకు విడతల వారీగా లక్ష రూపాయల ఆర్థిక సాయం వంటి హామీలను పాల్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. అంతేకాదు మద్యాన్ని దశలవారీగా నియంత్రిస్తామని, ఏపీ రాష్ట్రానికి విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాల్ తన ఎన్నికల మేనిఫెస్టోలో వెల్లడించారు.ప్రజాశాంతి పార్టీ తరఫు నుంచి గతంలో తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో పాల్ పోటీ చేశారు. డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారు. ప్రస్తుతం ఏపీలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఎన్నికల సంఘం ఆయన పార్టీకి కుండ గుర్తును కేటాయించింది. ఈ కుండ గుర్తుతో పాల్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పలుచోట్ల కుండలు తయారు చేస్తూ ఓటర్ల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మునుగోడు ఎన్నికల్లోనే డిపాజిట్ తెచ్చుకోలేని పాల్.. ప్రస్తుత ఎన్నికల్లో ఏ స్థాయిలో ఓట్లు సాధిస్తారో వేచి చూడాల్సి ఉందని విశాఖపట్నం ఓటర్లు అంటున్నారు. మరోవైపు తాను దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యం వల్లే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నుంచి కేంద్రం వెనక్కి తగ్గిందని ఇటీవల పాల్ ప్రకటించడం విశేషం. ఇది తనకు ఎంతగానో ఉపకరిస్తుందని.. కచ్చితంగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుస్తానని పాల్ చెబుతున్నారు. కాగా, ప్రధాన పార్టీలకు తీసుకొని విధంగా పాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఉండడం విశేషం.

## ప్రజ్వల్ రేవణ్ణకు బిగిస్తున్న ఉచ్చు

**బెంగళూరు :** కర్ణాటకలో మొదటి విడత పోలింగ్ శుక్రవారం జరిగింది. అంతకు రెండు రోజుల ముంద హసన్ నియోజకవర్గ ఎంపీ, బీజేపీ మద్దతుతో బరిలోకి దిగిన జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వీడియో వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల్లో ఇది సంచలనంగా మారింది. దానిపై రాజకీయ దుమారం ప్రారంభమయ్యే లోపు పోలింగ్ ముగిసింది. దేవేగౌడ పెద్ద కుమారుడి కొడుకు ప్రజ్వల్ రేవణ్ణ. హెచ్‌డీ రేవణ్ణ జేడీఎస్ కీలక నేత. ఆయన మంత్రిగా కూడా చేశారు. ఆయన కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ, గతంలో హసన్ నియోజకవర్గం నుంచి దేవెగౌడనే పోటీ చేసేవారు. అయితే ఆయనకు వయోభారం పెరగడంతో రాజకీయ వారసత్వాన్ని మనవడికి అప్పగించి ఆయన విశ్రాంతి తీసుకున్నారు. 2014లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన నియోజకవర్గాల్లో హహన్ ఒక్కటే గెలిచారు. ఆయన మాత్రమే జేడీఎస్ ఎంపీగా లోక్ సభలో ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు బీజేపీతో పొత్తులో ఉన్నారు. బీజేపీ మూడు సీట్లను కేటాయిస్తే అందులో ఒకటి హసన్. సిట్టింగ్ ఎంపీ అయిన ప్రజ్వల్ కే సీటు కేటాయించారు. పోలింగ్ కు రెండు రోజుల ముందు వైరల్ అయిన వీడియోల్లో ప్రజ్వల్ రేవణ్ణ ఓ మహిళను లైంగికంగా వేధిస్తూ కనిపించారు. ఆయన వీడియోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కొన్ని ఆడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ వీడియోలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రజ్వల్ రేవణ్ణకు సమీప బంధువు అయిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నడి వయసు ఉన్న ఆ మహిళ కు ఉద్యోగం అవసరం కావడంతో ఉద్యోగాలు ఇప్పించారు. చివరికి తన ఇంట్లోనే ఉద్యోగం ఇచ్చారు. అవకాశం దొరికినప్పుడల్లా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆ మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.తన కుమార్తెను కూడా ఫోన్ చేసి వేధించేవారని తెలిపింది. ఆ బాధలు పడలేక తన కుమార్తె ప్రజ్వల్ ఫోన్ నెంబర్ ను బ్లాక్ చేసిందని.. తర్వాత తాను కూడా ప్రజ్వల్ ఇంట్లో ఉద్యోగం మానేశానని తెలిపింది. వీడియోల్లో ఒక మహిళను లైంగికంగా వేధిస్తున్నట్టు ఉన్నదని ఆయన అన్నారు. హోళెనరసిపుర పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సిట్ దర్యాప్తు బృందం విచారణ ప్రారంభించారు. ప్రజ్వల్ ఒకరిద్దర్ని కాదని చాలా మందిని లైంగికంగా వేధించారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలన్నింటిపైనా సిట్ దర్యాప్తు చేయనుంది. ఈ కేసులో సిట్ దర్యాప్తు చేస్తుందని ప్రజ్వల్ రేవణ్ణ సమీప బంధువు.. జేడీఎస్ చీఫ్ కుమారస్వామి చెప్పుకొచ్చారు. మహిళలను లైంగికంగా వేధించిన వీడియోలు వెలుగులోకి రావడంతో ప్రజ్వల్ రేవణ్ణ సైలెంట్ గా దేశం విడిచి వెళ్లిపోయారు. కేసు నమోదైన తర్వాతనే ఆయన దేశం విడిచి జర్మనీ వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపైనా రాజకీయ దుమారం రేగుతోంది. అతడిని వెనక్కు తీసుకువచ్చి విచారణ కొనసాగించే బాధ్యత సిట్ తీసుకుంటుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే తన పేరుతో సర్క్యూలేట్ అవుతున్న వీడియోలు నవీన్ గౌడ అనే వ్యక్తి మార్ఫింగ్ చేశారని తన ఎన్నికల ఏజెంట్ ద్వారా ప్రజ్వల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.జేడీఎస్ తో బీజేపీ పొత్తు పెట్టుకుంది. ప్రధాని మోదీ ప్రజ్వల్ రేవణ్ణకు మద్దతుగా ప్రచారం కూడా చేశారు. కర్ణాటకలో మరో విడత పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ కారణంగా ఈ కేసు ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందేమోనని బీజేపీ కంగారు పడుతోంది. ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని బీజేపీని ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఈ కేసుపై రాను రాను మరింత దుమారం రేగే అవకాశం ఉంది. కర్ణాటక రాజకీయాల్లో ఇలాంటి లైంగిక వేధింపుల అంశాలు తరచూ హైలెట్ అవుతూంటాయి. గతంలో అసెంబ్లీలోనే అశ్లీల వీడియోలు చూస్తూ కొంత మంది దొరికిపోయారు. తర్వాత రమేష్ జార్కిహోళి అనే మంత్రి కూడా ఇలాంటి వీడియోల్లో కనిపించి పదవి పోగొట్టుకున్నారు. ఇటీవల మాజీ మంత్రి యడ్యూరప్పపైనా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. కేసులు కూడా నమోదయ్యాయి.

## భాస్కరరెడ్డికి హైకోర్టులో బెయిల్

**హైదరాబాద్ :** వైఎస్ వివేకా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది.

అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తున్నారని.. బెయిల్ రద్దు చేయాలని కోరారు. దస్తగిరి తరఫున జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్ రద్దు చేస్తూ.. అవినాష్ రెడ్డికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది.

ఈ క్రమంలో ఎన్నికల వేళ ఆయనకు భారీ ఊరట దక్కింది. అలాగే, ఇదే కేసులో అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. కాగా, వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దస్తగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## హైదరాబాద్‌లో ఫేక్ వీడియో

**హైదరాబాద్ :** రిజర్వేషన్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేయని వ్యాఖ్యలను చేసినట్టుగా ఎడిట్ చేసి, సోషల్ మీడియాలో వైరల్ చేసిన వీడియో సృష్టించింది తెలంగాణలోనేనని తేలింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్ ఐపీ అడ్రస్ ఆధారంగా వీడియో సృష్టించిన ప్రదేశం తెలంగాణలోనే ఉందని గుర్తించింది. ఈ క్రమంలో నకిలీ వీడియో సృష్టికర్తలను అరెస్టు చేసేందుకు ఢిల్లీ పోలీస్ ఎఈూూ (ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్) విభాగం అధికారులు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు.మరోవైపు ఆ నకిలీ వీడియో సృష్టికర్తలను తెలంగాణ పోలీసులు అప్పటికే అరెస్టు చేయడంతో ట్రాన్సిట్ వారంట్‌పై వారిని ఢిల్లీకి తరలించి ప్రశ్నించాలని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు. ఆ మేరకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అరెస్టయిన నలుగురూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడం, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగంలో పనిచేస్తుండడం కేసులో కీలక మలుపుగా మారింది. కేసు నమోదు చేసిన మరుక్షణమే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేసినవారికి ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేసింది. ప్రత్యేక బృందం హైదరాబాద్ చేరుకుని గాంధీభవన్‌లో సమన్లు స్వయంగా అందజేయగా.. సమన్లు అందుకున్నవారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఉన్నారు. వారిని మే 1న ఢిల్లీలో విచారణకు హాజరుకావాలని ఆదేశించినప్పటికీ.. హాజరుకాకుండా ఒక జవాబు మాత్రం పంపించారు. రేవంత్ రెడ్డి సహా సమన్లు అందుకున్నవారు పంపిన జవాబుపై ఢిల్లీ పోలీసులు సంతృప్తి చెందలేదని తెలిసింది. అందుకే తాజాగా మరోసారి సమన్లు జారీ చేసేందుకు ఢిల్లీ పోలీసులు కసరత్తు చేస్తున్నారు. మరోవైపు ఐపీ అడ్రస్ ఆధారంగా తొలుత ఆ వీడియోను పోస్టు చేసినవారిని గుర్తించి అరెస్టు చేసే ప్రయత్నాలు సాగుతున్నాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి ఓ బహిరంగ సభలో తెలంగాణలో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పారు. దానికి కొనసాగింపుగా.. ఆ రిజర్వేషన్ల హక్కుదారులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు అని, వారికి దక్కాల్సిన ఫలాలను ముస్లింలకు అందిస్తున్నారని ఆరోపించారు. ఈ వీడియో క్లిప్‌ను ఎడిట్ చేసి.. ముస్లిం అని మాట్లాడిన వాక్యంలో ఆ పదాన్ని తొలగించి, తర్వాతి వాక్యంలో ఉపయోగించిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అనే పదాలను తీసుకొచ్చి అతికించారు. దాంతో తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని అమిత్ షా అన్నట్టుగా వీడియో తయారైంది.ఇలా ఎడిట్ చేసిన వీడియోను కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా పేజీలు, ఖాతాల్లో పోస్ట్ చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని, స్వయానా ఆ పార్టీ అగ్రనేత అమిత్ షా యే ఈ మాటలు చెప్పారని కామెంట్ చేస్తూ ఆ వీడియోలను వైరల్ చేశారు. రిజర్వేషన్ల వ్యవహారం దేశంలో అత్యంత సున్నితమైనది, సమస్యాత్మకమైనది. రిజర్వేషన్ల కోసం గతంలోనూ పెద్ద ఉద్యమాలు జరిగాయి. నేటికీ గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పటేళ్లు, మరాఠాలు, కాపులు రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారు. అలాంటి అంశంపై లేని మాటలు అన్నట్టుగా ఎడిట్ చేసిన వీడియోను సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ చేయడం ద్వారా బీజేపీ విజయావకాశాలు దెబ్బతీయాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా ఇది అర్థమవుతోంది.ఇదే ఆ పార్టీ ఆగ్రహానికి కారణమైంది. స్వయానా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే అనేక వేదికలపై రిజర్వేషన్లపై తమ వైఖరి ఏంటో చెబుతూ వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేదంటే ప్రజల్లో తప్పుడు సమాచారం, సందేశం చొచ్చుకుపోయి తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని కమలదళ అగ్రనేతలు ఆందోళన చెందుతున్నారు. అందుకే ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఐపీసీ సెక్షన్లు 153, 153(ఏ), 465, 469, 171(డీ)తో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్టులోని సెక్షన్ 66(ఏ) ప్రకారం ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు.అమిత్ షా ఫేక్ వీడియోను పోస్టు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తెలంగాణవారే కాదు, దేశంలోని మరికొన్ని రాష్ట్రాల విభాగాలు సైతం ఈ వీడియోను పోస్టు చేశాయి. కొందరు నేతలు తమ వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాల్లోనూ పోస్టు చేశారు. మరికొందరు కాంగ్రేసేతర విపక్ష రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కూడా ఈ వీడియోను పోస్టు చేశారు. అలాంటివారిని గుర్తించి ఢిల్లీ పోలీసులు సమన్లు పంపించారు. వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి ఉపయోగించిన ఫోన్లు, డిజిటల్ పరికరాలతో సహా విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఏ ఒక్క రాజకీయ పార్టీ సభ్యుడు కూడా ఢిల్లీ పోలీసుల ఇంటెలిజెన్స్ ఫ్యూజన్ అండ్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ యూనిట్ ముందు హాజరు కాలేదని అధికారులు తెలిపారు.తెలంగాణతో పాటు జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంతమంది నేతలకు, ఈశాన్య ప్రాంతానికి చెందిన ఓ నేతకు కూడా నోటీసులు పంపించినట్టు వారు వెల్లడించారు. జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన దాదాపు 22 మందికి పోలీసులు నోటీసులు జారీ చేసి గురు, శుక్ర, శనివారాల్లో పోలీసుల ఎదుట హాజరుకావాలని ఢిల్లీ పోలీసులు అదేశించారు. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన నలుగురు సభ్యులు బుధవారం ఐఎఫ్ఎస్ఓ కార్యాలయంలో హాజరుకావాల్సి ఉండగా, వారు హాజరుకాలేదు. విచారణకు సంబంధించిన అధికారి ఒకరు మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు నలుగురు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సభ్యులు శివకుమార్ అంబాలా, అస్మా తస్లీమ్, సతీష్ మన్నె, నవీన్ పట్టోమ్‌లకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (అతీఖఅ) సెక్షన్ 91, సెక్షన్ 160 కింద సమన్లు జారీ చేసినట్టు తెలిపారు.ఒక వ్యక్తికి అతీఖఅ సెక్షన్ 160/91 కింద నోటీసు ఇస్తే, ఆ వ్యక్తి విచారణ అధికారి ముందు నేరుగా హాజరు కావచ్చు లేదంటే తన తరఫున చట్టపరమైన ప్రతినిధిని కూడా పంపవచ్చు. ఈ క్రమంలో బుధవారం రేవంత్ రెడ్డి తరపు న్యాయవాది విచారణ అధికారి ఎదుట హాజరై, షా ప్రసంగానికి సంబంధించిన వీడియోను ట్యాంపరింగ్ చేయడంతో పాటు పోస్ట్ చేయడంలో రేవంత్ రెడ్డికి సంబంధం లేదని వెల్లడించారు. తాను కేవలం తన వ్యక్తిగత ఖాతాతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఖాతాను మాత్రమే నిర్వహిస్తున్నానని, ఏ ఇతర ఖాతాలతో తనకు సంబంధం లేదని రేవంత్ రెడ్డి జవాబులో పేర్కొన్నట్టు తెలిసింది.

ఈ సమాధానంపై ఢిల్లీ పోలీసులు సంతృప్తి చెందలేదు.రాష్ట్ర పార్టీ అధికారిక ఖాతా నుంచి పోస్టు చేసినప్పుడు రాష్ట్ర అధ్యక్షుడే బాధ్యులవుతారని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి హోదాలో కాకుండా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడి హోదాలోనే ఈ పోస్టులకు బాధ్యుణ్ణి చేస్తూ సమన్లు జారీ చేసినట్టు వివరిస్తున్నారు. రేవంత్ సమాధానంపై సంతృప్తికరంగా లేనందున మరోమారు విచారణకు హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు జారీ చేసే ప్రయత్నాలు సాగుతున్నాయి. మరోవైపు ఫేస్ వీడియోను సృష్టించినవారిలో నలుగురిని తెలంగాణ పోలీసులు ముందే అరెస్టు చేయడంతో వారిని తమ అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నారు. ఆ మేరకు న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నారు.

ప్రజాప్రశ్న



# రాజీనామాకు సిద్ధం

రాజీనామా చేయాలని రుణమాఫీ చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి సవాల్ చేశారు. ఆరు గ్యారెంటీలు సహా అన్ని హామీలు నెరవేరిస్తే కనుక తాను రాజీనామా చేసి మళ్లీ పోటీ కూడా చేయనన్నారు. నల్గొండ జిల్లా పరిధిలోని చుండూరులో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో ఉన్నది ఇసుక దొంగలు, కాంట్రాక్టర్లు అన్నారు. బీఆర్ఎస్ పార్టీతో అసలైన కార్యకర్తలు ఉన్నారన్నారు. భువనగిరి పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎగురబోతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు తొమ్మిది రోజులు కష్టపడితే రానున్న అయిదేళ్లు మీ తరపున కొట్లాడుతామన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని కానీ వాటిని అమలు చేయలేదన్నారు. మొదటి హామీగా మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పారని ఈ నాలుగు నెలల కాలంలో ప్రతి మహిళకు రూ. 10వేలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాకీపడిందన్నారు. రెండో హామీగా రైతుబంధు ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కరోనా కష్ట కాలంలో ఉద్యోగుల జీతాలు బంద్ పెట్టి రైతులను ఆదుకుందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కోసం కాంగ్రెస్‌కు ఓటేయ్యాలా? ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రభుత్వం పడిపోదని పథకాల అమలుకు బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ధరల పెరుగుదలకు కాంగ్రెస్ కారణమైందని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫోర్జరీ సంతకం చేసి సస్పెండ్ అయినందుకు టిక్కెట్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. భువనగిరి నుంచి బీసీ బిడ్డ క్యామ మల్లేశ్‌ను గెలిపించాలన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో అన్ని ధరలు పెరిగాయన్నారు.

# కేజ్రీవాల్‌కు బెయిల్.?

చేసిన పిటిషన్ విచారణకు సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ నేపథ్యంలో స్పందించిన ఈడీ తరపు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు స్పందిస్తూ మధ్యంతర పిటిషన్ ను తాము వ్యతిరేకిస్తామని చెప్పారు. దీంతో మరింత స్పష్టతనిచ్చిన సుప్రీం ధర్మాసనం కేవలం పిటిషన్‌ను మాత్రమే విచారిస్తామని తెలిపింది. అయితే, బెయిల్ ఇస్తామని చెప్పడం లేదని స్పష్టం చేసింది. చివరకు బెయిల్ ఇవ్వొచ్చు ఇవ్వకపోవచ్చని వెల్లడించింది. అయితే, ఇందుకు సంబంధించి వాదనల కోసం సిద్ధమై రావాలని ఈడీకి సుప్రీంకోర్టు బెంచ్ సూచించింది. కాగా, ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 21న అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బెయిల్ కోసం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లోక్‌సభ ఎన్నికల జరుగుతున్న సందర్భంలో తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని విన్నవించారు.

# రేవంత్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేస్తారా.?

జవాబు పంపించారు. తాను ఉపయోగించే ట్విటర్ ఖాతాలో అమిత్ షా ఫేక్ వీడియో పోస్టు చేయడంగాని, రీట్వీట్ చేయడంగాని చేయలేదని తన సమాధానంలో స్పష్టం చేశారు.

## పీసీసీ చీఫ్ హోదాలోనే నోటీసులు ఇచ్చిన పోలీసులు

తెలంగాణ కాంగ్రెస్ పేరిట ఉన్న ట్విటర్ ఖాతాలో ఈ వీడియో పోస్టు చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే బాధ్యుడవుతారని ఢిల్లీ పోలీసులు అంటున్నారు. అందుకే ఆ వీడియో సోర్స్ చెప్పాలని కోరుతూ నోటీసులు పంపినట్టు చెబుతున్నారు. అసలు ఆ వీడియో తొలుత ఎవరు సృష్టించారో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారందరిని విచారిస్తున్నారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో మరోసారి రేవంత్ సహా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు వచ్చారు. వారు హైదరాబాద్‌లోనే ఉన్నారని సమాచారం. ఢిల్లీ పోలీసుల వ్యూహం అర్థం కావడంతో వెంటనే తెలంగాణ పోలీసులు నలుగురు కాంగ్రెస్ సోషల్ మీడియా కీలక వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు వారిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయడానికి అవకాశం ఉండదు. నాలుగు రోజులకిందట బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి ఫిర్యాదు చేయడం పోలీసులకు అవకాశంగా మారిందని అనుకోవచ్చు.

## రేవంత్‌కూ అరెస్టు ముప్పు - అందుకే మరింతగా ఎదురుదాడి

రేవంత్ కూ అరెస్టు ముప్పు ఉందన్న ప్రచారం జరుగుతోంది. తీవ్రమైన సెక్షన్ల కింద కేసు పెట్టడం, టీ పీసీసీ చీఫ్ హోదాలో ఉండటంతో ఆయనను అదుపులోకి తీసుకుంటారన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకే రేవంత్ రెడ్డి మరింత ఉద్ధృతంగా రిజర్వేషన్ల అంశంపై బీజేపీ పై ఎదురుదాడి చేస్తున్నారు. గురువారం ప్రెస్ మీట్ నిర్వహించి బీజేపీ ఉద్దేశాలపై గట్టి ఆరోపణలు చేశారు. తాజాగా ఆదిలాబాద్ లోనూ అదే చెప్పారు. తాను రిజర్వేషన్లను రద్దు చేయాలన్న బీజేపీ కుట్రను బయట పెట్టినందుకే తనను వేటాడుతున్నారని చెప్పుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణపై దాడిగానే ఆయన అభివర్ణిస్తున్నారు. దేశంలో ఎన్నో డీప్ ఫేక్ వీడియోలు ఉన్నాయని వాటిని తయారు చేసిన వారు నిర్భయంగానే ఉన్నా తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ రేవంత్ ను టార్గెట్ చేస్తోందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ ఉద్ధృతం చేస్తోంది.

## రేవంత్‌ను జైలుకు పంపాలని మోడీ చూస్తున్నారన్న సీపీఐ నారాయణ

రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ కూడా అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేస్తే అప్పుడు ముగ్గురు సీఎంలు జైల్లో ఉన్నట్లవుతుందని సీపీఐ నేత నారాయణ అన్నారు. ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి జైల్లో ఉన్నారని, ఇప్పుడు తెలంగాణ సీఎంను కూడా పెడితే సరిపోతుందన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న ముఖ్యమంత్రులు దొంగలైనా వారు మంచివారేనని కానీ ఆ పార్టీని వ్యతిరేకిస్తే మాత్రం జైలుకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని జైలుకు పంపించాలని ప్రధాని మోదీ చూస్తున్నారన్నారు. కానీ దేశద్రోహం కింద మొదట అరెస్ట్ చేయాల్సి వస్తే మోదీని, రెండో వ్యక్తిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారం పెద్ద ఎస్సీ, ఎస్టీల్లో బీజేపీపై అనుమానాలు పెరిగాయని అందుకే మోదీ తన ప్రాణం ఉన్నంత వరకూ రిజర్వేషన్లు కొనసాగుతాయని రాజ్యాంగం జోలికి పోమని చెబుతున్నారు. ఇలా చెప్పుకోవాల్సిన పరిస్థితి రేవంత్ రెడ్డి తెచ్చారన్న ఆగ్రహం బీజేపీలో ఉందని అంటున్నారు. ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందోనని తెలంగాణ రాజకీయవర్గాల్లో ఆసక్తి వ్యక్తమవుతోంది.

# తల్లి స్థానంలో కొడుకు పోటీ

ఈసారి లోక్‌సభ బరిలోకి కాకుండా రాజ్యసభ నుంచి పోటీ చేసి పార్లమెంటులో అడుగుపెట్టారు. దీంతో రాయ్‌బరేలీ స్థానానికి ఎవర్ని బరిలోకి దించుతారు అనే చర్చ జరిగింది. ఇక ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న అమేథీలో 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పరాజయం పాలవడంతో ఈసారి పోటీ చేస్తారా లేదా అనే సందిగ్ధం నెలకొంది. అయితే వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ ఇక ఆ స్థానానికే పరిమితం అవుతారని అంతా భావించారు. ఇక వయనాడ్‌తోపాటు అమేథీ నుంచి కూడా రాహుల్ గాంధీ పోటీ చేస్తారని ప్రచారం హస్తం పార్టీ వర్గాల్లో జోరుగా సాగింది. అయితే చివరి వరకు ఉత్కంఠ రేపిన అమేథీ, రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు శుక్రవారం ఖరారయ్యాయి. రాహుల్ గాంధీ అమేథీ నుంచి కాకుండా ఎవరూ ఊహించని విధంగా రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తూ షాక్ ఇచ్చారు. ఇక రాయ్‌బరేలీలో సోనియా గాంధీ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగింది. ఇక అమేథీలో ప్రియాంక గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా బరిలోకి దిగనున్నారనే ఊహాగానాలు గుప్పుమన్నాయి. వాటన్నింటికీ తెరదించుతూ రాయ్‌బరేలీ టికెట్ రాహుల్ గాంధీకి, అమేథీ టికెట్ కిశోరీ లాల్ శర్మకు దక్కింది.అయితే శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఈ రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇది జరిగిన కొన్ని గంటలకే రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సమయంలో రాహుల్ గాంధీ వెంట సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉన్నారు. ఇక అమేథీ నియోజకవర్గంలో కిశోరీ లాల్ శర్మ కూడా నామపత్రాలు సమర్పించారు. మరోవైపు వయనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ గాంధీ తాజా ఎన్నికల్లో మరోసారి అక్కడి నుంచే పోటీ చేశారు. గత నెల 26 వ తేదీన వయనాడ్‌లో తొలి విడతలో పోలింగ్ పూర్తయ్యింది.

# రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న బండి

టెక్స్ టైల్ జోన్ వరంగల్ పోవడానికి బిజెపి నాయకులు బిఆర్ఎస్ నాయకులు కారణం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర పర్యటక శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి నుండి అంజన్న ఆలయానికి ప్రసాద పథకం ద్వారా నయా పైసా తేలేదని మండిపడ్డారు. పదేళ్లలో బిఆర్ఎస్ సిరిసిల్ల ధార్మిక కార్మిక క్షేత్రం లో సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాజన్న ఆలయానికి 100 కోట్లు ఇస్తామని బిఆర్ఎస్ నాయకులు ఇవ్వలేదని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి పరిష్కరించని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడగొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఎంపీ మేనేరు ప్యాకేజీ 9 ఎందుకు పూర్తి కాలేదని కెటీఆర్ ను ప్రశ్నించారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు మధ్య చీకటి ఒప్పందం ఉందని అన్నారు. విభజన హామీలు అమలు చేయని బిజెపిని 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రశ్నించ లేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర వీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సిపిఐ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేకించాలని కోరారు. జన జాతర సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిలో రేవంత్ మార్క్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హామీలు అమలు చేయమంటే ప్రజలకు గాడిదగుడ్డు చూపిస్తాన్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరిగి పరిస్థితి లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల్లో హామీలను అమలు చేయకపోయినా అమలు చేసినట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తోందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి హస్తం గుర్తును కాకుండా గాడిద గుడ్డును నెత్తిన పెట్టుకుని ఊరేగుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదు నెలల్లోనే అవినీతి మార్కు చూపిస్తున్నారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. స్టీల్‌ప్లాంట్‌పై రేవంత్‌రెడ్డి ఇచ్చిన విధంగానే గతంలో కేసీఆర్ హామీ ఇచ్చారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. రైల్వేలపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదని దుయ్యబట్టారు. ఇప్పటికే సైనిక్ స్కూల్ మంజూరైందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ, సీఎంను ప్రశ్నిస్తున్నానని ఏం మార్పు మ్మొదలైందో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన పోయి, సోనియాగాంధీ కుటుంబ పాలన వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు ఇంకా రాలేదని స్పష్టం చేశారు. నియామకాలకు సంబంధించి రేవంత్‌రెడ్డి నోటిఫికేషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత నోటిఫికేషన్లనే రేవంత్‌రెడ్డి తాము భర్తీ చేసినట్లుగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలనే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని మండిపడ్డారు. మరోవైపు, బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం అబద్ధాలతో అడ్డదారులు తొక్కుతోందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఎలాగైనా గెలవాలనే వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంతలా దిగజారుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు ఎవరూ చేయలేరని ప్రధాన మంత్రి మోడీనే స్వయంగా చెప్పినా రేవంత్ రెడ్డి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాపై ఫేక్ వీడియోలు సృష్టించారని మండిపడ్డారు.

# 160కి పైబడి అసెంబ్లీ స్థానాలు గెలుస్తున్నాం

23 హామీలు, 5న్యాయాలతో కూడిన ప్రదేశ్ కాంగ్రెస్ మేనిఫెస్టోను ఏఐసీసీ ఇంఛార్జ్ దీపా దాస్ మున్షీ హైదరాబాద్ లోని గాంధీభవన్లో విడుదల చేశారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని పరిష్కరించని అంశాలను పరిష్కరిస్తామనీ, నీతీ ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం, క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామనీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ప్రాంతీయ విభాగం ఏర్పాటు, నేషనల్ ఏవియేషన్ విభాగాన్ని ఏర్పాటు చేస్తామని ఈ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. అంతేకాదు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనమైన ఐదు గ్రామాలైన ఏటపాక, గుండాల, పురుషోత్తం పట్నం, కన్నె గూడెం, పిచ్చుకల పాడు లను తిరిగి తెలంగాణలో విలీనం చేస్తామని పేర్కొంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని, నూతన ఎయిర్పోర్ట్ లను ఏర్పాటు చేస్తామని, నీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తామని పేర్కొంది. రామగుండం మణుగూరు నూతన రైల్వే లైన్ ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాల పెంపు, నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు, నాలుగు నూతన సైనిక్ పాఠశాలల ఏర్పాటు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా ఇస్తామని తెలిపింది. ఐటిఐఆర్ ప్రాజెక్టు పునః ప్రారంభం చేస్తామని పేర్కొంది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పక్కనుంచి రాపిడ్ రైల్వే వ్యవస్థ, మైనింగ్ విశ్వవిద్యాలయం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో వెల్లడించింది. ప్రతి ఇంటికి సౌరశక్తితో కూడిన సొంత విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. హైదరాబాద్ బెంగళూరు ఐటి, ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్ నుంచి నల్గొండ మీదుగా మిర్యాలగూడ ఇండస్ట్రియల్ కారిడార్, సింగరేణి పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తామని పేర్కొంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని, డ్రై పోర్టు ఏర్పాటు చేస్తామని పేర్కొంది. కేంద్ర వైద్య పరిశోధనా సంస్థ ఏర్పాటు చేస్తామని, భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ క్యాంపస్ ఏర్పాటు చేస్తామని , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. రాష్ట్రంలో ప్రాధాన్యతపై చేపట్టే అంశాలను ఇందులో పొందుపరిచింది కాంగ్రెస్ పార్టీ. ఈ సందర్భంగా దీపా దాస్ మున్షీ మాట్లాడుతూ, బీజేపీ నాయకుల మాటలు ప్రజల్లో భయాందోళనలను కల్గిస్తోందని అన్నారు. రాహుల్ గాంధీ న్యాయయాత్ర బీజేపీ నాయకుల్లో అందోళన కల్పిస్తున్న కారణంగానే వారు ప్రజల్లో భయాన్ని వ్యాప్తి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయాలని కూడా ఆమె కార్యకర్తలను కోరారు.

# చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే

వేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే అని అన్నారు. ఇప్పటివరకు చంద్రబాబు ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పని చెప్పమన్నారు. 14ఏళ్ళు సీఎంగా పని చేసిన చంద్రబాబు హిస్టరీలో ఒక మంచి పని చేశారా? చెప్పాలన్నారు.

చంద్రబాబు పేరుచెప్తే పేదలకు ఆయన అందించిన ఒక్క స్కీం అయినా గుర్తొస్తుందా అన్నారు. రాష్ట్రంలో జరుగుతుంది కులాల మధ్య యుద్ధం కాదన్న జగన్ రాష్ట్రంలో క్లాస్ వార్ జరుగుతుందన్నారు. కొత్త కొత్త మోసాలతో కూటమి ఎన్నికల్లో వస్తుందని ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట మీరు నమ్ముతారా అని జగన్ ప్రశ్నించారు.

తన పాలనలో నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు ఎంతో చేశానని అన్నారు. అవ్వా తాతలకు ఇంటికే మూడు వేల రూపాయల పెన్షన్, రాష్ట్రంలో 93 శాతం పిల్లలకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ స్కూళ్ళలో ఆరవ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూములు, ఇంగ్లిష్ మీడియం బైజూస్ కంటెంట్, ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు బైలింగువల్ టెక్స్ట్ బుక్స్ ఇస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాలు ద్వారా గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చామని, నేరుగా పేదల ఖాతాలోనే 2 లక్షల 70వేల కోట్ల రూపాయలు డిబిటి ద్వారా ఇచ్చామని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 2లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. వాలంటీర్ల సేవలు కొనసాగాలంటే రెండు బటన్లు ఫ్యాన్ పై నొక్కాలని, పేదవాడి భవిష్యత్ కోసం లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

# 160కి పైబడి అసెంబ్లీ స్థానాలు గెలుస్తున్నాం

తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, చరిత్ర తిరగరాసేందుకు నెల్లూరు తిరగబడిందని అన్నారు."అటు పవర్ స్టార్ పవన్ కల్యాణ్, ఇంకోపక్క తెలుగుదేశం పార్టీ, మరోవైపు భారతీయ జనతా పార్టీ, ముగ్గురం కలిసిన తర్వాత ఎవడైనా ఉంటాడా? అడ్డం వస్తే తొక్కుకుంటూ పోవడమే. మే 13న వైసీపీకి డిపాజిట్లు అయినా వస్తాయా? ఒక అహంకారి, ఒక సైకో, ఒక విధ్వంసకారి, ఒక బందిపోటు దొంగ ఈ రాష్ట్రంలో ఉన్నాడు.

ఈ నెల 13న అంతం పలకడానికి మీరంతా సిద్ధమా? ఈ యువతకు బంగారు భవిష్యత్ చూపించడం నా బాధ్యత, పవన్ కల్యాణ్ బాధ్యత. ఇవాళ జనసేన కండువా, ఇటు టీడీపీ జెండాల ఊపు చూస్తుంటే సింహపురిలో ఏం జరుగుతోందో ఎవరికీ అర్థం కావడం లేదు! రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉంది. రాసిపెట్టుకోండి మే 13న ఎన్నికలు జరుగుతాయి, జూన్ 4న ఫలితాలు వస్తాయి. 25 లోక్ సభ స్థానాలకు 24 వీలైతే 25కి 25 మనం గెలుస్తున్నాం 160కి పైబడి అసెంబ్లీ స్థానాలు కూడా మనమే గెలుస్తున్నాం. రాష్ట్రం బాగుపడాలన్నా, తెలుగుజాతి ముందుకుపోవాలన్నా సైకో ఈ రాష్ట్రం నుంచి పారిపోయేలా చేయాలి.

రేపే పోస్టల్ బ్యాలెట్లు ప్రారంభం అవుతున్నాయి. ఉద్యోగస్తులందరినీ కోరుతున్నా 95 శాతం, వీలైతే 100 శాతం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించమని ఈ సింహపురి సభ నుంచి పిలుపునిస్తున్నా. డబ్బులతో, కుట్రలతో రాజకీయం చేయాలనుకుంటున్నారు. అతను ఖర్చు పెట్టే డబ్బులు మీవే. జే బ్రాండ్ మద్యం ద్వారా వచ్చిన డబ్బులే, ఇసుక మాఫియా, భూ మాఫియాలో వచ్చిన డబ్బులే. ఈ జలగ జగనన్న మీకిచ్చేది రూ. 10, మీ దగ్గర కొట్టేసింది రూ. 100, దోచింది రూ. 1000! ఆస్తి మీది దాని మీద ఫొటో సైకోది. ప్రజల ఆస్తులు కొట్టేయడానికి సిద్ధపడ్డాడు.

వ్యతిరేక ఓటు చీలకూడదు అని మొట్టమొదట చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్. పవన్ ఎప్పుడైతే ఆ నిర్ణయం తీసుకున్నారో మేం, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి అనేక విధాలుగా తగ్గాం, ప్రజల కోసం సర్దుబాటు చేసుకున్నాం. మే 13 వరకు ప్రజల్లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి. వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి, బంగాళాఖాతంలో అంత్యక్రియలు చేయాలి" అని చంద్రబాబు వివరించారు.

# ఉద్యోగులకు జగన్ తీరని అన్యాయం

బతకాల్సిన ఉద్యోగులను అవమానిస్తున్నారన్నారు. బొత్స వంటి నేతలు ప్రభుత్వ ఉద్యోగులు తమ కాళ్లు పట్టుకుని అడగాలి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని షర్మిల మండిపడ్డారు. ఉద్యోగుల గొంతు నొక్కే ప్రయత్నాన్ని చేస్తున్నారని, ఉద్యోగుల హక్కులను కాల రాస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదన్న షర్మిల ప్రభుత్వ ఉద్యోగ సంఘ నేతలకు కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. నవరత్నాలు అమలు చేస్తున్నామని గొప్పగా చెబుతున్న వైసీపీ నేతలు.. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో తాము అడుగుతున్న నవ సందేహాలకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఈ సందేహాలకు సమాధానాలేవీ అంటూ ప్రశ్న

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దు చేయడంతోపాటు జీపీఎస్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారని, మరి ఎందుకు అమలు చేయాలేదని షర్మిల ప్రశ్నించారు. జీపీఎస్ అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ అమల్లోకి తెచ్చిన ఓపీఎస్ విధానం అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. ఒకటో తేదీన జీతాలు అందుకోవాల్సిన ఉద్యోగులు ప్రతినెల 15 నుంచి 25 మధ్యలో జీతాలు అందుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని, ఇది అసమర్థ పాలనకు నిదర్శనం కాదా.? అని ప్రశ్నించారు. 11వ పీఆర్‌సీ కమిషన్‌లో ప్రకటించిన ఐఆర్ 27 శాతం కంటే తక్కువ ఫిట్‌మెంట్ 23 శాతం ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది కాదా.? అని షర్మిల సూటిగా ప్రశ్నించారు. 2023 జూలై ఒకటో తేదీ నుంచి అమలు కావాల్సిన 12వ పీఆర్‌సీ ఇంకా ఎందుకు అమలు చేయలేదని, కేవలం కమిషన్ వేసి కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. నివేదిక ఇచ్చే వరకు కొత్త ఐఆర్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు.. దాన్ని గురించి ఎందుకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. హెచ్‌ఆర్ఏ రాష్ట్ర సచివాలయ ఉద్యోగులకు 30 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. జిల్లా స్థాయిలో పని చేసే ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏ 20 శాతం నుంచి 16 శాతానికి ఎందుకు తగ్గించారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 22 వేల కోట్ల పాత బకాయిలు సంగతి ఏంటని షర్మిల ప్రశ్నించారు. 2022 నుంచి ఇప్పటి వరకు చెల్లించాల్సి టీఏ, డీఏలు రూ. 270 కోట్లు 2027లో చెల్లిస్తామని చెప్పమేంటని ప్రశ్నించారు. ఉద్యోగులు సరెండర్ చేసిన లీవ్‌లకు సంబంధించిన రూ. 2500 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారని షర్మిల ప్రశ్నించారు. ఉద్యోగులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు రూ. 118 కోట్లు పెండింగ్ ఎందుకున్నాయని, వీటి సంగతి ఏమిటని ప్రశ్నించారు.

## ఉద్యోగులకు అండగా నిలచేది కాంగ్రెస్సే

ఉద్యోగులకు అండగా నిలచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ చూసుకున్నట్టుగా ఉద్యోగులకు చూసుకుంటామన్నారు. పెన్షన్ పంపిణీ పేరుతో వృద్ధులను చంపుతున్నారని, ఐఏఎస్‌లు వైసీపీ పార్టీకి మేలు చేస్తున్నారని, వైసీపీ మళ్లీ అధికారంలోకి రాకపోతే పెన్షన్లు ఆగుతాయనే ప్రచారాన్ని సృష్టిస్తున్నారన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఐఏఎస్‌లకు జీతాలను వైసీపీ ఇస్తోందా..? ప్రజలు ఇస్తున్నారా.? అని ప్రశ్నించారు. వైసీపీ ఒత్తిళ్లకు ఐఏఎస్ అధికారులు తలొగ్గుతున్నారని విమర్శించారు.

# పెన్షన్ల ఇబ్బందులకు చంద్రబాబే కారణం

**తిరుపతి** ఏపీలో పెన్షన్ కష్టాలు కొనసాగుతున్నాయి. మే రెండవ తేదీ వచ్చినా పెన్షన్ అందక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్ల కోసం వృద్ధులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా.. అకౌంట్ల నిర్వహణ సరిగ్గా లేకపోవటంతో వారికి పెన్షన్ అందటంలేదు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి రోజా తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొవటానికి చంద్రబాబే కారణమని మండిపడ్డారు.

# దుకాణంలోకి దూసుకుపోయిన లారీ.. మహిళ మృతి

**ఒంగోలు** ప్రకాశం జిల్లా ఉలవపాడు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మామిడి లోడ్ తో నూజివీడు నుంచి పలమనేరు వెళ్తున్న లారీ ఉలవపాడు సమీపంలోకి రాగానే లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే మామిడికాయలు విక్రయించే దుకాణంపైకి దూసుకువెళ్లింది. దుకాణం నిర్వాహకురాలు ఉలవపాడుకు చెందిన ధన్యాసి కొండమ్మ అక్కడికక్కడే మృతి చెందగా ఆమె కోడలకి కాలు విరిగింది. ఈ మేరకు ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# చంద్రబాబు తప్పుడు పనితో పెన్షన్ల కష్టాలు

**కడప** ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో పెన్షన్ల వ్యవహారం కాకరేపుతూనే ఉంది.. గత నెలలో పెన్షన్ల పంపిణీ విషయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మొదలైన మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది.. ఇక, పెన్షన్ల పంపిణీ పై ఘాటుగా స్పందించారు కడప ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి.. పెన్షన్ల పంపిణీలో జరిగిన ఘోరానికి చంద్రబాబు నాయుడే కారణమన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అవ్వాతాతలు గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు. చంద్రబాబు తప్పుడు పని వల్ల నేడు అవ్వ , తాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న ఆయన.. ఎండలకు తట్టుకోలేక చాలామంది వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు. మరికొందరు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# గిరిజన ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం

**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల గిరిజన ప్రాంతాలలో పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి కోడలు రమ్య రెడ్డి శనివారం రోజున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ జిట్టా నాగేష్,మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ఉదయం 7:30 గంటలకు జొన్న తాండ నుండి ప్రచారం ప్రారంభించి లక్ష్మి తాండ,గుండాల తాండ,మిద్దె తాండ,సిజి తాండ,పై చెరువు తాండ,కింద చెరువు తాండ గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వారు తెలియజేశారు.కావున మండల పరిధిలోని గల వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# గౌతమ్ ఆదానీకి సెబీ నోటీసులు

**ముంబై :** రామేశ్వరం వెళ్లినా శనీశ్వరం తప్పలేదన్నట్లు తయారైంది గౌతమ్ అదానీ పరిస్థితి. గత ఏడాది జనవరిలో అదానీ వ్యాపారాలపై అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్, రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ షేర్ల మ్యానిపులేషన్, ఇతర అవకతవలపై సంచలన రిపోర్ట్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో కుప్పకూలిన అదానీ స్టాక్స్ 2024లో సుప్రీం కోర్టు ఊరటను ఇచ్చినతర్వాత తిరిగి పుంజుకున్నాయి.అమెరికా సంస్థతో వివాదం కొనసాగుతున్నప్పటికీ గౌతమ్ అదానీ మాత్రం వ్యాపార విస్తరణలో స్పీడ్ ఏమాత్రం తగ్గించటం లేదు. ఇటీవల వరుసగా సిమెంట్ నుంచి పవర్ ప్లాంట్స్ రంగాల్లో అనేక కొత్త కొనుగోళ్లను చేపట్టిన సంగతి తెలిసిందే. అలాగే మీడియా వ్యాపారంలోనూ ఇటీవలి కాలంలో అదానీ గ్రూప్ పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. అదానీ దూకుడుగా ముందుకు సాగుతున్న పరిస్థితుల్లో దేశీయ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చర్యలు వచ్చాయి. సెబీ అదానీ గ్రూప్‌కు సంబంధించిన 6 లిస్టెండ్ కంపెనీలకు ఒకేసారి షోకాజ్ నోటీసులు జారీ చేయటం సంచలనంగా మారింది. మార్కెట్లో ఇన్వెస్టర్లు ప్రస్తుతం దీనిపైనే చర్చించుకుంటున్నారు.

అయితే ఇది అదానీ గ్రూప్ షేర్లలో మరో పతనానికి దారితీస్తుందా అనే విషయంపై అందరూ చర్చించుకుంటున్నారు.షోకాజ్ నోటీసులపై నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని చెప్పటం ఇక్కడ గమనించాల్సిన విషయం. ఇటీవల పంతాజలి విషయంలో జరిగిన పరిణామాలు ఎలాంటి ఇబ్బందులను కలిగించాయో మనందరం చూశాం. దీనిపై ఇన్వెస్టర్లకు వివరణ ఇచ్చిన అదానీ గ్రూప్.. గ్రూప్ కంపెనీలకు సంబంధిత పార్టీ లావాదేవీల నిబంధనల ఉల్లంఘనలు, లిస్టింగ్ నిబంధనల ఉల్లంఘన, గతంలో ఆడిటర్ సర్టిఫికేట్‌ల చెల్లుబాటుకు సంబంధించినవని పేర్కొంది. నిన్న త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన అదానీ ఎంటర్ ప్రైజెస్ కంపెనీకి రెండు షోకాజ్ నోటీసులు అందాయి. ఇదే క్రమంలో అదానీ నేతృత్వంలోని.. అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలు సెబీ నుంచి నోటీసులు అందుకున్నాయి.రెగ్యులేటరీ చర్యలు కంపెనీలపై ఎలాంటి ప్రభావం చూపబోవని అదానీ గ్రూప్ వెల్లడించింది. అయితే అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్ కాకుండా ఇతర కంపెనీల ఆడిటర్లు సెబీ విచారణ తర్వాత మెరిటోరియస్ వివరణలు, అభిప్రాయాలు ఇచ్చారు. ఇది భవిష్యత్ ఆర్థిక నివేదికలపై ప్రభావం చూపుతుందని అదానీ గ్రూప్ పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులకు ముందు ఆగస్టులో.. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన నివేదికలో సెబీ 13 అదానీ గ్రూప్‌కు సంబంధించిన లావాదేవీలను గుర్తించింది. వాటి వెనుక ఉన్న ఒప్పందాలపై విచారణ జరుపుతున్నట్లు అప్పట్లో పేర్కొంది. ఏదేమైనా అదానీకి మాత్రం వరుస వివాదాలు పెద్ద తలనొప్పులనే తెచ్చిపెడుతున్నాయని చెప్పుకోవాలి. 2024లో కోర్టు క్లీన్ చిట్ తర్వాత పరిస్థితులు చక్కబడుతున్నాయని అనుకునే లోపే సెబీ నోటీసులు ఇన్వెస్టర్లను అప్రమత్తం అయ్యేలా చేస్తున్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల షేర్లు చాలా వరకు ఇంట్రాడేలో నష్టాల్లో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి..

# వినోదాత్మకంగా సాగిన ఆ ఒక్కటీ అడక్కు




ఇటు కామెడీ, అటు సీరియస్ కథలతో అలరించే హీరో అల్లరి నరేష్. కొన్నాళ్ళుగా సీరియస్ కథపై దృష్టి పెట్టిన ఆయన.. తనకు గుర్తింపు తీసుకొచ్చిన కామెడీ జోనర్ లో 'ఆ ఒక్కటీ అడక్కు'తో ఇప్పుడు ప్రేక్షకులు ముందుకు వచ్చారు. మల్లి అంకం ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కోసం ఈవీవీ క్లాసిక్ టైటిల్ ని వాడుకోవడం మరో విశేషం.గణపతి అలియాస్ గణ (అల్లరి నరేష్) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారి. జీవితంలో స్థిరపడినప్పటికీ తనకి ఇంకా పెళ్లి కాదు. సంబంధాలు వచ్చినట్టే వచ్చి రిజెక్ట్ అవుతుంటాయి. తన తమ్ముడికి కూడా పెళ్లయిపోయింది. కానీ తాను పెళ్లి కోసం ప్రయత్నాలు చేస్తూనే వుంటాడు. చివరి ప్రయత్నంగా హ్యాపీ మాట్రిమోనీని సంప్రదిస్తాడు. అక్కడివారు చూపిన మ్యాచ్ లో గుణకి సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో పరిచయం అవుతుంది. తొలి చూపులోనే బాగా నచ్చుతుంది. కానీ సిద్ధికి మాత్రం తనకు ఇంకా తొమ్మిది ఆప్షన్స్ వున్నాయని, అవన్నీ చూశాకే ఒక నిర్ణయానికి వస్తానని గుణని వెయిటింగ్ లిస్టు లో పెట్టేస్తుంది. మరి సిద్ధి, గుణతో పెళ్ళికి అంగీకరించిందా? అసలు సిద్ధి ఎవరు ? జీవితంలో సెటిల్ అయిపప్పటికీ గణకి వివాహం ఎందుకు ఆలస్యం అవుతుంది ? చివరికి గణ పెళ్లి చేసుకున్నాడా లేదా ? అనేది మిగతా కథ. పెళ్లి అనేది ఒక ఎమోషనల్ బాండ్.

ఈ ఎమోషన్ ని క్యాష్ చేసుకొని కొన్ని మ్యాట్రీమోనీ కంపెనీలు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నాయి. పెళ్లి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండలానే అంశాలని వినోదాత్మకంగా చెబుతూనే మంచి సందేశం ఇచ్చిన చిత్రమిది. గణ పెళ్లి చూపులతో మొదలైన కథ ఆహ్లాదకరమైన నవ్వులు పంచుతూ ముందుకు సాగుతుంది. గణ మాట్రిమోనీలో జాయిన్ అవ్వడం, అక్కడ స్కీములు, హీరోయిన్ పరిచయం, ఇవన్నీ హిలేరియస్ గా ముందుకు సాగుతాయి. ఇంటర్వెల్ కు ముందు వచ్చిన ట్విస్ట్ బావుంది. సెకెండ్ హాఫ్ లో మాట్రిమోనీ పేరుతో జరుగుతున్న మోసాలు ఒకొక్కటీ వెలుగులోకి తీసుకురావడం, హీరో, హీరోయిన్ ఎమోషన్స్, చివర్లో కోర్ట్ రూమ్ డ్రామా ఇవన్నీ ప్రేక్షకులకు వినోదం పంచుతూనే ఆలోజింపచేసేలా వుంటాయి. గణ పాత్రలో నరేష్ లుక్ కొత్తగా హుందాగా వుంటుంది. కామెడీ సీన్స్ లో నవ్విస్తూనే ఎమోషనల్ సీన్స్ లో హత్తుకున్నారు. ఫారియా నరేష్ కి జోడిగా యాప్ట్. అందం అభినమయంతో ఆకట్టుకుంది. నరేష్ మరదలి పాత్రలో నటించిన జామీ లివర్ నవ్వులు పంచింది. మురళీ శర్మ, అజయ్, అనీష్ కురువిల్ల, రాజీవ్ కనకాల, రఘుబాబు, గోపరాజు రమణ పరిధిమేర కనిపించారు. గౌతమి జడ్జ్ గా గెస్ట్ రోల్ పోషించారు. గోపిసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకి మరో ఆకర్షణ. పాటలు కలర్ ఫుల్ గా చిత్రీకరించారు, నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. కెమరాపనితనం బావుంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. అబ్బూరి రవి రాసిన మాటలు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు మల్లి అంకం వినోదంతో పాటు మంచి సందేశం వున్న సినిమా ఇవ్వడం సక్సెస్ అయ్యాడు.

# నవదీప్ యేవమ్ ఫస్ట్‌లుక్ విడుదల




యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 'ఆడపిల్లనే! ఐతే ఏంటంట?' అంటూ పోలీసుగా సీరియస్ లుక్‌లో చాందిని ఉండగా.. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా చాందిని పాత్ర ఈ చిత్రంలో కనిపించనుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మరో కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. నా బాడీ సూపర్ డీలక్స్ అంటూ ఈ పోస్టర్ ఉండగా.. హారిక అనే బోల్డ్ పాత్రలో అషు రెడ్డి నటించబోతున్నట్లు తెలుస్తుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్క్ష్మ ఎస్‌వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# పొలిటికల్ డ్రామాగా జితేందర్ రెడ్డి



ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లిమ్స్, టీజర్ సినిమా పై అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకితభావం ఉన్న జితేందర్ రెడ్డి , సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్ లో లీడర్ గా ఎదిగి, ఆ తరవాత పోలీసు వ్యవస్థకు దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దౌర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్ లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి.1980' ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు ఉంది. మొత్తానికి కంటెంట్ మాత్రం ప్రోమిసింగ్ గా ఉంది, మే 10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు. లవ్ స్టోరీస్ డైరెక్ట్ చేసిన విరించి వర్మ ఇలాంటి ఒక యాక్షన్ సినిమా చేసారా అంటే అస్సలు నమ్మేలా లేదు, విరించి దర్శకత్వంలో మరో కోణం ఈ జితేందర్ రెడ్డితో భయటకి వస్తుందేమో చూడాలి.




## క్యూరియాసిటీ పెంచేస్తున్న కుబేర

దనుష్,నాగార్జున కాంబినేషన్‌లో స్పెషాలిటీ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకక్కుతోన్న చిత్రం 'కుబేర' ఇప్పటికే విడుదల చేసిన గ్లిమ్స్ పినిమాపై విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తుండగా తాజాగా ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. సినిమా నుంచి కింగ్ నాగార్జున ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేయడమే కాకుండా సినిమా థీమ్‌ను వివరించేలా వీడియోను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల చేశారు.

వీడియోలో.. భారీ వర్షం పడుతుండగా నిండా డబ్బులతో ఉన్న కంటైనర్ల మధ్య నాగార్జున గొడుగుతో నిల్చుని కింద పడి ఉన్న రూ.500 నోట్లను కంటైనర్‌లో పెట్టడాన్ని చూయిస్తూ సినిమాపై ఆసక్తి పెరిగేలా చేశారు. ఈ 'కుబేర' సినిమా షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతుండగా ఈ సంవత్సరం దసరాకు గానీ దీపావళికి గానీ విడుదల చేయనున్నట్లు సమాచారం. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కర్ రామ్‌మోహన్‌రావు నిర్మిస్తుండగా, రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది, దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# యశ్ హీరోగా 'టాక్సిక్'




యశ్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని ప్రకటించి చాలా రోజులవుతోంది. దీనికి సంబంధించి అప్‌డేట్స్ రాకపోయినా.. తరచూ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ఇటీవల ఇందులోని హీరోయిన్ల గురించి పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. తాజాగా దీని షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట షేర్ అవుతోంది. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభించారని.. ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్నట్లు సమాచారం. ఈ సినిమాను కూడా 'కేజీఎఫ్' లాగా రెండు భాగాలుగా విడుదల చేయాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందంటున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా ప్రధానమైనది కావడంతో అగ్ర నటీమణులను తీసుకోవాలని చిత్రబృందం బావిస్తోంది. ఇప్పటికే ఇందులో నటించనున్నట్లు ముగ్గురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ నటి కరీనాకపూర్, కియారా అడ్వాణీ, శ్రుతి హాసన్‌లను పరిశీలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. 'కేజీఎఫ్' లాంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న చిత్రమే 'టాక్సిక్'. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. మలయాళీ నటి, దర్శకురాలు గీతూమోహన్ దాస్ దీనిని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో కె.వి.ఎన్. ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. యాక్షన్ ప్రియులను అలరించే కథాంశంతో ఇది సిద్ధమవుతోన్నట్లు సమాచారం. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఓటిటిలోకి వచ్చిన ఫహాద్ ఫాజిల్ మూవీ



ఇటీవల మళయాళం విడుదలై సంచలన విజయం సాధించిన అవేశం చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. పుష్ప చిత్రంలో విలన్‌గా ఆకట్టుకున్న ఫహాద్ ఫాజిల్ హీరోగా వచ్చిన ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై కేరళలో రికార్డుల సృష్టించింది. రూ వంద కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ ఏడాది ప్రేమలు, మంజమ్మల్ బాయ్స్, ది గోట్ లైఫ్ సినిమాల తర్వాత రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా పేరు తెచ్చుకుంది. అంతేగాక ఫహద్ కేరీర్‌లోనే ఈ ఘనత సాధించిన మొదటి చిత్రంగా అవేశం చరిత్ర సృష్టించింది. గ్యాంగ్ స్టర్ కథకు కామెడీని, మదర్ సెంటిమెంట్‌ను జోడిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ప్రేక్షకులను వీపరీతంగా అలరించింది.

బీటెక్ చదవడానికి కేరళ నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ ముగ్గురు మిత్రులను సీనియర్లు ర్యాగింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతుంటారు. దీన్ని భరించలేని ఈ ముగ్గురు ఫ్రెండ్స్ ఓ గ్యాంగ్‌స్టర్ ను కలిసి అతని సాయంతో సీనియర్లపై తిరగబడతారు. ఆ తర్వాత నుంచి ఆ గ్యాంగ్‌స్టర్‌తో కలిసిపోతారు. చివరకు ఈ ముగ్గురు మిత్రులు గ్యాంగ్‌స్టర్‌ను చంపేందుకు ఎందుకు ప్లాన్ చేశారనే ఆసక్తికరమైన పాయింట్‌తో సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. నటుడు ఫహద్ ఫాజిల్ స్వయంగా సుమారు రూ. 20 కోట్లతో ఈ చిత్రాన్ని నిర్మించగా వంద కోట్లకై పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ సినిమా మే 9 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో మలయాలంతో పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. గతంలో రోమాంచం వంటి సూపర్ మిట్ చిత్రాన్ని అందించిన జీతూ మాధవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

# నాయకులను నమ్మి ప్రజలు ఓటు వేస్తారా.?

**- మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో**

**- లోకల్ నాన్ లోకల్ మధ్య వార్ ప్రజల తీర్పు ఎటువైపు**

**- కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజా సమస్యలు తెలియవుగా.?**



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులు గెలవాలన్న కసితో ప్రచారంలో దూసుకుపోతున్న ప్రజలు మాత్రం అంతగా ఆదరించడం లేదు. గెలిచాక ప్రజల బాధలను పట్టించుకునే పార్లమెంటు అభ్యర్థి ఇప్పటికీ మాకు కనబడలేదని, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు గా ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటాడని ఎన్నికల్లో రేవంత్ రెడ్డి గెలిపిస్తే మల్కాజిగిరి ప్రజల సమస్యలను అసలు పట్టించుకోలేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, ప్రజలకు ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయలేదని, అందుబాటులో కూడా లేరని, తన స్వార్థం కోసం పిసిసి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక కాంగ్రెస్ పార్టీలో తాను అధికారం చేపట్టాలన్న పట్టుదలతో మల్కాజిగిరి ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఇక్కడ పోటీ చేస్తున్న నాయకులు కూడా అలాగే ఉంటారన్న ఆలోచనతో ఎవరికి ఓటు వేసి గెలిపించాలని ఆలోచన చేస్తున్నామని ఇక్కడి ప్రజలు చర్చించుకోవడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. భారత దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచనతో పార్లమెంటుకు అభ్యర్థిని పంపించాలని ఇక్కడి ప్రజలు నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి మల్కాజిగిరి పార్లమెంటు సమస్యల పై అవగాహన లేదని, భర్త చాటు భార్యగా ఆమె కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చింది తప్ప ఎక్కడ కూడా ప్రజా సమస్యలను తెలుసుకుని తీర్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ తరఫున మల్కాజిగిరి టికెట్టు ఇక్కడ ఎవరూ అభ్యర్థి లేకపోయేసరికి చివరికి పార్టీ మారిన వాళ్లకే ఇచ్చారు తప్ప మల్కాజిగిరి సమస్యల పై పార్లమెంట్లో గొంతెత్తి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వలేదని, కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతున్నారు. ఇక్కడ సునీత మహేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చారని ముఖ్యంగా మైనంపల్లి హనుమంతరావు భరోసా తోనే కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గంలో అభ్యర్థి ముందుకు వెళుతుంది తప్ప, ప్రజా సమస్యలను తెలుసుకొని తీర్చాలన్న సంకల్పంతో అభ్యర్థి ముందుకు వెళ్లడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ తరఫున మల్కాజిగిరి అభ్యర్థి ఆశించిన స్థాయిలో ప్రచారం చేయడం లేదు ప్రజలు ఆదరించడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

# యాదాద్రీశుని చెంత అపచారం

**- మాంసాహారంతో విందు భోజనం**

**- పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇదేం పని 'మాస్టారూ'**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి గుట్టను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఇక్కడ కొలువైన లక్ష్మీనరసింహస్వామి వారు భక్తులకు కొంగుబంగారంలా వరాలిస్తారని విశ్వసిస్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రి డెవలప్ మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. యాదాద్రి ఆలయం, చుట్టుపక్కల ప్రదేశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. కొత్తగా నిర్మితమైన ఆలయంను చూడటానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మాత్రమే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాల నుంచికూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. ఇక్కడ ప్రతి శనివారం, ఆదివారం భారీగా రద్దీ నెలకొని ఉంటుంది. ఇటీవల డెవలప్ చేసి ఆలయానికి అనుబంధంగా కొన్ని కాటేజీలను కూడా ప్రత్యేకంగా భక్తుల



సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొని వచ్చారు. ఇవన్ని ఆలయం పరిసర ప్రాంతాలలో ఉంటాయి. ఇక్కడ భక్తులు ఉండటానికి ప్రత్యేకమైన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారు. అయితే.. అంతటి పవిత్ర యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థాన పరిధిలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన వైటీడీఏ దివ్య విడిది (ప్రెసిడెన్సియల్ విల్లా)లో మాంసాహార విందు ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం దివ్య విడిది కాటేజీలోని ఆడిటోరియంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమ నేత దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాలకు చెందిన ప్రతినిధులతోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సభలో మధ్యాహ్నం జెన్కో విల్లాలో దేవస్థాన నిబంధనలకు విరుద్ధంగా చికెన్తో కూడిన విందు భోజనాలు ఏర్పాటు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో చికెన్ పెట్టడమేంటని కొందరు ఉపాధ్యాయులు షాక్ కు గురయ్యారు. దీనిపై కొందరు ఉపాధ్యాయులు కూడా అపచారంభావనతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై కొందరు వైటీడీఏ అధికారులతో మాట్లాడితే దివ్య విడిది పేరుతో ఆడిటోరియాన్ని ప్రైవేట్ కార్యక్రమాలకు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో చికెన్ వడ్డించినట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇక నుంచి మాంసాహారాన్ని అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ ఘటన మాత్రం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారంగా మారింది.

దీనిపై యాదగిరి గుట్ట స్థానికులు, భక్తులుపెద్ద ఎత్తున తమ నిరసనలు తెలియజేసినట్లు సమాచారం. పవిత్రమైన ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన కాటేజీల్లో ఇలాంటి పనులు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యాదాద్రి ఆలయ సిబ్బంది స్పందించి, ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన ఆలయంలో ఇలాంటి పనులు చేస్తు, భక్తుల మనోభావాలతో ఆడుకొవద్దని కూడా కొందరు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కొందరు హిందు దేవాలయాలే టార్గెట్ గా చేసుకుని అన్యమతప్రచారంచేస్తున్నారు. అంతేకాకుండా మాంసాహార పదార్థాలు తీసుకెళ్లి కావాలని వివాస్పదంగా వ్యవహారిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆలయం సిబ్బంది, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కూడా హిందు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# నెల్లూరులో ఇంతటి స్వాగతం నేను ఊహించలేదు

**- తాను నెల్లూరులో చదువుకున్నానని తెలిపిన జనసేనాని**

**- దేశభక్తి, ధైర్యంగా గొంతు విప్పి మాట్లాడడం ఇక్కడే నేర్చుకున్నానని వెల్లడి**

**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** నెల్లూరు నగరంలో కూటమి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ, నెల్లూరులో ఇంతటి ఘనస్వాగతం లభిస్తుందని ఊహించలేదని అన్నారు. తాను ఇక్కడే దర్గామిట్టలోని సెయింట్ జోసెఫ్ స్కూల్, వీఆర్సీలో చదువుకున్నానని వెల్లడించారు. ఆ సమయంలో రెండు అంశాలు నేర్చుకున్నానని, పార్టీ పెట్టడంలో ఆ అంశాలు సహాయపడ్డాయని తెలిపారు. ఒకటి దేశభక్తి, రెండు తప్పు జరిగితే పుచ్చలపల్లి సుందరయ్యలా బయటికొచ్చి గొంతు విప్పి మాట్లాడడం అని వివరించారు. నెల్లూరులో ఫతేఖాన్ పేట, మూలపేట, సంతపేట, రంగనాయకులుపేటలో తిరిగానని వెల్లడించారు. ఇక్కడ కూటమి అభ్యర్థులు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని జనసేన శ్రేణులకు పవన్ పిలుపునిచ్చారు. గూండా ప్రభుత్వానికి మనం భయపడాలా? ఆత్మగౌరవాన్ని తీసేసే వ్యక్తులకు మనం భయపడతామా? వైఎస్ జగన్ కు మనం భయపడతామా? అంటూ కార్యకర్తల్లో కదనోత్సాహం నింపే ప్రయత్నం చేశారు. సింహపురి ఇది గుండె లోతుల్లోంచి అన్యాయానికి ఎదురుతిరిగే సింహపురి ఇది అని అభివర్ణించారు. బలంగా నిలబడదాం మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డువేస్తా అవినీతి కోటలు బద్దలు కొడదాం అని పిలుపునిచ్చారు.



# బిఆర్ఎస్‌కు ఒక్కసీటు కూడా రాదు

**- ఈ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి ఓటమే**

**- ఓట్లేసినా లాభం లేదన్న తుమ్మల**

**- ప్రధాని మోడీకి రెచ్చగొట్టే వ్యాఖ్యలు తగవని హితవు**



**ఖమ్మం (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెజార్టీ పార్లమెంట్ స్థానాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ స్థాయి మరచి నిసిగ్గుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని విరుచుకు పడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 400 ఎంపీ సీట్లు గెలిచి రిజర్వేషన్ మార్చాలనే కుట్రకు మోదీ ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు, మతాలు అక్కున చేర్చుకునేలా ఇందిరాగాంధీ పాలన చేశారని కొనియాడారు. దేశంలో టెక్నాలజీ రంగంలో రాజీవ్ గాంధీ బాటలు వేశారన్నారు. ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ ప్రగతి కోసం రాహుల్ గాంధీ ఉన్నతంగా నిలబడ్డారని తెలిపారు. ప్రపంచంలో భారత్ ఆర్థికంగా నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వాగ్దానాలు మోదీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. విద్వేషాల పునాదుల మీద ఉత్తర భారతంపై ప్రేమ.. దక్షిణ భారతం పట్ల వివక్షగా మోదీ పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతి కేసులు నుంచి బయట పడటం కోసం బీఆర్ఎస్ బీజేపీతో లాలూచీ పడుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిని టచ్ చేయడానికి వీలు లేకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సుస్థిర పాలన కోసం పార్టీలో చేరిన ఖమ్మం మేయర్, కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్త, పాత నేతలు ఐక్యంగా పని చేయాలని సూచించారు. ఖమ్మం రింగ్ రోడ్ పూర్తయితే ప్రగతి బాటలో నడుస్తోందని వివరించారు. కాంగ్రెస్ పాలనలో అరాచకం, భూ కబ్జాలు లేని ఖమ్మం కోసం పాటుపడదామని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులతో ఖమ్మం కార్పొరేషన్ మోడల్‌గా మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ దందా

**- సిఎం రేవంత్‌పై మండిపడ్డ ధర్మపురి అర్వింద్**




**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రంలో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరుస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులను మోసం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు రూ.42వేల కోట్లు బ్యాంకులకు చెల్లించేందుకు జరుగుతున్న యత్నాలను ఆయన బయటపెట్టారు. రూ.600 కోట్ల అప్పు ఉంటే రూ.42 వేల కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ఎన్నికల స్టంట్ అని విమర్శించారు. షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా చేసేందుకే రేవంత్ రెడ్డి హడావుడిగా బకాయిల విడుదలకు బ్యాంకర్లతో చర్చిస్తున్నారని ధర్మపురి అర్వింద్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రియల్‌ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రైతులకు రుణమాఫీ జరగదని వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్‌కు ప్రజలు, ఓటర్లు గుర్తుకొస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు.. ఆరు గుడ్లలాంటివి అని.. అవి ఎప్పుడు పొదుగుతాయో తెలియవని విమర్శించారు. రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పి.. రైతుబంధును బంద్ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

# బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

**- రాత్రి పట్టుకున్నట్లు అటవీ శాఖ వెల్లడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఎట్టకేలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. ఐదు రోజులుగా చిరుత కోసం అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. దీన్ని పట్టుకోవడానికి ఐదు బోన్లు, 20 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ చిరుతను నెహ్రూ జూ పార్కుకు తరలించనున్నారు. జూలో దీని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు తరలించనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. చిరుతపులి చిక్కడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజులుగా వీరంతా ప్రాణ భయంతో గడిపారు. చిరుత పూర్తి ఆరోగ్యంగా ఉందని ఎఫ్‌డీవో విజయానందరావు తెలిపారు. గురువారం రాత్రి సుమారు 8 గంటలకు బోనులో చిక్కిందని చెప్పారు. మేక మాంసం ఎర వేయడంతో బోనులోకి వచ్చిందన్నారు. దీన్ని జూకు తరలించి వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిరుతను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ జోన్‌లో వదలనున్నట్లు విజయానందరావు వివరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588